హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం
హైదరాబాదు
గురువారం
9-10-1975

THE ANDHRAPATRIKA
Regd, H/HD-231

సంపుటం : 62
సంచిక : 185
పుటలు : 6
వెల: 25 పైసలు



రాష్ట్రంలో ధాన్యం, అపరాలు, బియ్యానికి నిర్ణీతమైన ధరలు

హైదరాబాదు, అక్టోబరు 9 :1975—76 సంవత్సరకాలంలో ధాన్య సేకరణకు ప్రభుత్వం ఈ దిగువ ధరలను నిర్ణయించింది:—

వరి : పొడుగు, పొట్టి సన్నాలు క్వింటాల్ రు. 92.00, మధ్యరకం సన్నాలు క్వింటాల్ రు. 84.00, పొడుగులావులు క్వింటాల్ రు. 77.00, పొట్టిలావులు క్వింటాల్ రు. 74.00.

ముతకధాన్యాలు : జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన్న క్వింటాల్ రు. 74.00.

బియ్యం : పొడుగు, పొట్టి సన్నాలు క్వింటాల్ రు. 149.00, మధ్యరకం సన్నాలు క్వింటాల్ రు. 136.00 పొడుగులావులు క్వింటాల్ రు. 125.00, పొట్టిలావులు క్వింటాల్ రు. 121.00.

బహిరంగ మార్కెటు ధరలు సేకరణ ధరల కన్నా అగ్గిపోయిన పక్షంలో ప్రభుత్వం రైతుల నుండి సేకరణ ధరలకు కొనుగోలు చేస్తుంది. రైతులు సరకు అమ్మే పక్షంలో కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని భారత ఆహార కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరా కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ ఫెడరేషన్‌కు అవసరమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అందువల్ల రైతులు తమ నిల్వలను సేకరణ ధరలకన్నా తక్కువ ధరకు విక్రయించాల్సిన అవసరం లేదు. వారు ప్రభుత్వానికి విక్రయించవచ్చు.

లైసెన్సులు, పర్మిట్లు ఇవ్వడానికి కాలపరిమితి

ప్రభుత్వ యంత్రాంగం కుప్పిని చక్కబరిచి పనులు త్వరితగతిగా జరగడానికి ప్రభుత్వం అన్ని స్థాయిలలోనూ కొన్ని చర్యలను తీసుకున్నది. సివిల్ సరఫరా శాఖ తన క్రింద పని చేస్తున్న ఉద్యోగులకు ఈ రీత్యా కొన్ని సూచనలను జారీ చేసింది. అవి : రైస్ మిల్లుల కొరకు కలెక్టరులకు వచ్చే దరఖాస్తులను అవి అందిన తేదీ నుంచి 15 రోజుల లోగా రెవిన్యూబోర్డు సివిల్ సరఫరాకు పంపడం జరగాలి. వాటిని పరిశీలించే నిమయమై తాసిల్దారులకు నివేదించ అవసరం లేదు.

లైసెన్సుల రెన్యూయల్ కొరకు వచ్చే ధరఖాస్తులను ఒక వారము రోజుల లోపలనే పరిష్కారము చేయాలి. విధైన న్యాయ నిబంధనల ఉల్లంఘన ఉండి వాటి ఫలితంగా శిక్ష వేసే సందర్భములు ఉంటే తప్ప లైసెన్సుల రెన్యూయల్ ఆపి ఉంచకూడదు.

కొత్త లైసెన్సుల కొరకు వచ్చే దరఖాస్తులను అవి అందిన తేదీ నుంచి ఒక నెల లోపల పరిష్కారము చేయాలి.

లేవీ లేని బియ్యం విక్రయం కొరకు అనుమతి కావాలని వచ్చే దరఖాస్తులను 2 రోజుల లోగా మంజూరు చేయాలి. (ఇందులో బియ్యం నూకల విక్రయం కూడా చేరి ఉంటుంది.) ఇది ఏదైనా ఒక సమంజస మైన కారణం వల్ల సాధ్యం కానట్లయితే 7 రోజుల లోపల దరఖాస్తులను మంజూరు చేయాలి. కలెక్టరు కార్యాలయంలో వీటికి సంబంధించిన వివరాలు సూత్రము తప్పకుండా ఉండి తీరాలి. మిల్లరు పర్మిటు కొరకు పెట్టుకునే దరఖాస్తుల అర్హతా నర్హతలను తనిఖీ చేయడానికి ఈ వివరాలు సరిపోయేటట్లుగా ఉండాలి.

రేషన్ కార్డుల కొరకై వచ్చే దరఖాస్తులను అవి అందిన తేదీ నుంచి ఏడురోజులలో వల పరిష్కారం చేయాలి.

పర్మిట్లకు లైసెన్సులకు వచ్చే దరఖాస్తులు నిర్ణీత గడువు లోపల పరిష్కారము అవుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికి వివిధ రిజిస్టరులను ఏర్పాటు చేయాలి. శాఖాధికారులు తనిఖీ చేసే అధికారులు ఈ లను అప్పుడప్పుడు పరిశీలన చేయవలసి ఉంటుంది.

వివిధ రకాల దరఖాస్తులను నిర్ణీత గడువు లోపల విధిగా పరిష్కారం చేయవలసి ఉంటుంది. లేనట్లయితే సంబంధించిన అధికారులు సైన తగిన చర్యలు అనుకోవడం జరుగుతుంది. ఏదైనా సమంజస కారణము సైన నిర్ణీత గడువు లోపల దరఖాస్తులను పరిష్కారము చేయడం సాధ్యం కానట్లయితే ఆ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకొని రావలసి ఉంటుంది.

ఆఫీసు నోటీసు బోర్డుల సైన కాలపరిమితులను పేర్కొంటూ సది మందికి తెలిసే విధంగా వాటిని ప్రదర్శించవలసి ఉంటుంది. తన దరఖాస్తులను గురించి తెలుసుకోదలచుకున్న ప్రజలు సంబంధించిన అధికారుల వద్దకు వెళ్లినట్లయితే వారిని గౌరవ మర్యాదలతో చూడడం జరుగుతుంది.

బియ్యం తయారీ : ప్రభుత్వ హెచ్చరిక

హైదరాబాదు, అక్టోబరు 9: ఆంధ్రప్రదేశ్ బియ్యం సేకరణ, లెవీ, విక్రయంపై నిర్వంధాల (1967) ఉత్తర్వులలోని 3 వ క్లాజు సవరణను అనుసరించి బియ్యంతయారీకిగాని, దంపుడుబియ్యం తయారీకిగాని, వరి కొనుగోలుచేసే మిల్లరులుగాని లేక డీలరుగాని మొదట ప్రభుత్వానికి నిర్ణీత శాతంలో ధాన్యం లెవీ చెల్లించి ఆ తరువాత మాత్రమే బియ్యం ఉత్పత్తులను తయారు చేయవచ్చు. ఏ డీలరుగాని, మిల్లరుగానీ లెవీ చెల్లించనిపక్షంలో అత్యవసర సరుకుల సవరణ చట్టంలోని నిబంధనల క్రింద డీలర్లు, మిల్లర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బియ్యం ఉత్పత్తులు దంపుడు బియ్యం ఉత్పత్తులు తయారుచేసే మిల్లర్లు, డీలరు, అందరు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకోవలసిందని కోరబడ్డారని.

కాంగ్రెస్ మహాసభ

న్యూఢిల్లీ, అక్టోబరు 9 : కాంగ్రెస్ మహాసభ డిసెంబరులో పంజాబులో జరుగుతుందని తెలిసింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జ్ఞానీ జైల్‌సింగ్ ప్రధానిని, ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ నరసింహారావుని కలుసుకొని ఏర్పాట్లు గురించి మాట్లాడారు.

డి. ఐ. జి. ప్రహ్లాద సింగ్‌కు ఒక సంవత్సరం జైలు శిక్ష

న్యూఢిల్లీ, అక్టోబరు 9: అధికారదుర్వినియోగం, మోసం, ఫోర్జరీ నేరంపై ఆంధ్రప్రదేశ్ పోలీసుడిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌జనరల్ శ్రీ ప్రహ్లాద్‌సింగ్‌కు హైదరాబాదు ప్రత్యేక జడ్జి ఒక సంవత్సరం జైలుశిక్ష విధించారు.

ప్రహ్లాదసింగ్‌కు తోడయిన బల్వంత్ సింగ్ అనే కంట్రాక్టరుకు రెండేళ్ల కఠిన శిక్ష విధించారని సి. బి. ఐ. విడుదలచేసిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

బంజారాహిల్స్‌లో 2,270 నదరలుగజాల భూమికోసం ఈ కేసు నడిచింది. కేసును 1967 లో సి. బి. ఐ. కి అప్పగించారు. సి. బి. ఐ. దర్యాప్తు ప్రకారం:

ప్రహ్లాద్‌సింగ్ రాజధానిలో పోలీసు కమిషనరుగా పనిచేస్తూ వుండేవుడు సయ్యద్ షా అబ్దుల్ ఖాదర్ అనే అతనిద్వారా ఈ భూమిని చాలా అక్కువగా గజం రు. 3 కొనాలని చూశారు. అప్పటి దాని మార్కెట్ రేటు గజం రు. 25.

యజమాని భూమిని అమ్మడానికి తిరస్కరించారు. ఫలితంగా, ఈ స్థలమును ఆగర్యు అనే అతనికి ధర్మంగా ఇచ్చినట్టు, ఆగర్యు వద్దనుంచి బల్వంత్‌సింగ్ కొనుక్కున్నట్టు ధృవపరచే కొన్ని పత్రాలను సృష్టించారు. రెండు మాసాలలో ఈ భూమిని ప్రహ్లాద్ సింగ్‌కు అప్పగించినట్లుగా వుంది.

పోలీసు కమిషనరుగా అధికారాన్ని ఉపయోగించి, గుడిసెల నిర్మూలన పథకాన్ని అనరా చేసుకుని, ప్రహ్లాద్‌సింగ్ అక్కడ ఒక పెద్ద భవనాన్ని నిర్మించాడు.

1970 నుంచి నడిచే ఈ కేసు ఈనాటికి సరిపడినంత సమయం.

చేనేత పారిశ్రామికుల సహాయార్థం సహకార ఆర్థిక సంస్థకై విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 9: చేనేత పారిశ్రామికులకు, వారి సహకారసంఘాలకు కొత్తి పద్ధతిలో సెట్టుబడిసెట్టుగల ఒక సహకార ఆర్థిక సంస్థను రాష్ట్రస్థాయిలో నెలకొల్పాలని చేనేత పారిశ్రామికుల తరఫున ప్రతినిధివర్గం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రతినిధివర్గానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య నాయకత్వం వహించారు.

దేశంలో చేనేత పరిశ్రమకు రక్షణకల్పించే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో పార్లమెంటు ఒక చట్టాన్ని ప్రవేశపెట్టవలసిన అగత్యంవుందని ఈ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

చక్కెర లెవీ సేకరణపై— మిల్లులో ఉదూరయ్యే బట్టలో 25 శాతం ప్రభుత్వం సేకరించాలని— వాటికి ప్రభుత్వం ధరలను నిర్ణయించాలని, నూలు— రంగులు— సాయి నాలు మొదలయినవి చేనేత పారిశ్రామికులకు రాయితీరాణాలద్వారా అందుబాటయే సదుపాయం కలిగించాలని ఈ విజ్ఞప్తిపత్రంలో ఉదహరించారు.

కంపెనీల చట్టంక్రింద చేనేత ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పులూ— కొట్టడ్రుల్ టెక్స్‌టైల్ ఎక్స్‌పోర్టు ఎస్టేషన్ ఏర్పాటుచేయడం వల్ల, చేనేత పారిశ్రామికులకు లాభించదని శ్రీ కోటయ్య పత్రికా ప్రతినిధులతోచెప్పారు.

శ్రీ కోటయ్య నాయకత్వంలోని ప్రతినిధి వర్గం 6 వ తేదీన శ్రీమతి గాంధీని కలుసుకున్న తర్వాత, కేంద్రమంత్రులు శ్రీ పి. సుబ్రహ్మణ్యం, టి. ఏ. పయి, డి. సి. జయపాధ్యాయలతో కూడా చర్చలు జరిపారు.

రాష్ట్రంలో కొత్తగా 3 వేల సహకారసంస్థలు పెరిగడం వంటి చర్యల చేనేత సహకార సంఘాల శక్తిని తక్కువ అంచనావేయడమే అవుతుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఇటువంటి చేనేత సహకార సంఘాలు 500 వరకు వున్నాయి. ఈ సంఘాల నుంచి తయారయిన బట్టలు చేళ్ళకొలది అమ్మకంకాక మిగులువడివున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఒక్క రాష్ట్రంలోనే ఈ నిల్వ రు. 5 కోట్లువరకు వుంటుంది. సైగా నూలు ధర పెరిగింది. ఈ పరిస్థితిలో చేనేత పరిశ్రమను అదుకోవడానికి నష్టాన్నుండి కోలుకోవడానికి ప్రభుత్వం 25 శాతం సబ్సిడీని ప్రకటించవలసిన అవసరం వుందని ఆయన చెప్పారు.

చేనేత పరిశ్రమ గడ్డు సమస్యలు ఎదుర్కొంటున్నది. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనేకాదు, తమిళనాడు, కేరళ, కర్నాటక, బీహారు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో కూడా పరిస్థితి ఇలానే వున్నదని ఆయన అన్నారు

"కూలింగ్ గ్లాసుల్లో మీరు చూపించిన సైజుకన్నా పెద్ద సైజిదేనండి , అయితే అది అమ్మకానికి కాదండి !"

చాటుగా దాచుకొన్న సొత్తును వెల్లడించుకొనే సదవకాశం

న్యూఢిల్లీ, అక్టోబరు 9 : ఉదాయం, సంపద లాంటి లెక్కలు ఇంతవరకూ సరిగా చూపనివారు ఇప్పుడు వాటిని వెల్లడించి భవిష్యత్తులో సత్పౌరులుగా బాధ్యతలు నిర్వర్తించే ఒక అవకాశాన్ని ప్రభుత్వం కలిగించింది.

ఇందుకు సంబంధించి రాష్ట్రపతి రాత్రి ఒక ఆర్డినెన్సును జారీ చేశారు. దీని ప్రకారం ఇంతవరకూ తప్పుడు దారిలో వున్న వారు మూడు మాసాల లోగా తమ ఆదాయం సంపదల వాస్తవ స్థితిని ప్రకటించాలి. అదంతా రహస్యంగా వుంచడం, వారిపై ఎట్టి శిక్షా చర్య తీసుకోనకపోవడం జరుగుతుంది. వెల్లడి చేసే ఆదాయంలో 5 శాతాన్ని వారు స్వల్ప ఆదాయాల వారి గృహ నిర్మాణం, మురికివాడల తొలగింపు ఇత్యాది ప్రజాక్షేమాలకు వినియోగించే విధంగా పెట్టుబడి పెట్టవలసి వుంటుంది. తర్వాత కంపెనీలు కొనుండా వ్యక్తులు వెల్లడించే మొత్తంలో రు. 25,000 వరకు రాబడిపన్నూ 25 శాతం మినహాయింపు నిధించబడుతుంది. రు. 25,000 నుంచి 50,000 వరకూ వుంటే మొత్తంపైరు.6250లు, 25 వేలు నుంచి వున్న మొత్తంలో 40 శాతం పన్నుగా కట్టవలసి వుంటుంది. 50 వేలకు పైబడిన మొత్తాలపై రు. 16,250లు, 50 వేలకు నుంచిన దానిలో 60 శాతం కట్టవలసి వుంటుంది.

కంపెనీలు వెల్లడించే మొత్తాలపై 60 శాతం పన్ను కట్టవలసి వుంటుంది.

ఇష్టా స్వచ్ఛందంగా వెల్లడించే ఆదాయం లేక సంపద మొత్తంపై వెల్లడించవలసిన రాబడి పన్నును సాధారణంగా నుంచే కట్టవలసి వుంటుంది. ఉచితమైన సందర్భాలలో రాబడిపన్ను కమీషనరు తగు వాయిదాలకు అవకాశం ఇవ్వవచ్చు. అయితే కట్టవలసిన పన్నులో కనీసం సగాన్ని 1976 మార్చి 31 లోగానూ, మిగతా దానిని 1977 మార్చి 31 లోగానూ కట్టితీరాలి.

బంగారవాణిజ్యాలు, విదేశీ ద్రవ్య రాశులు మొదలైన వారికి ఈ రాయితీ వర్తించదు. ఇటీవల సోదాలలో కాజా వున్న కాలు విలువైన ఆస్తులు బట్టబయలు చేయబడిన వారికి కూడా ఇది వర్తించదు.

ఈ పథకం క్రింద ఆదాయం సంపదలను వెల్లడించడానికి చివరి తేదీ 1975 డిసెంబరు 31.

బోనస్ ఆర్డినెన్సు: ఐ. ఎన్. టి. యు. సి నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 9: బోనస్ ఆర్డినెన్సు గురించి పునరాలోచన చేయవలసిందిగా ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్ష కార్యదర్శులు నిన్న ప్రధానిని కలుసుకుని విన్నవించారు.

శ్రీకాకుళం, నెల్లూరు పాలిటెక్నిక్‌లలో కొత్త కోర్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 9 : శ్రీకాకుళం, నెల్లూరులలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ఈ ఏడాది నుండి కమర్షియల్ ప్రాక్టీస్ డిప్లొమా కోర్సు ప్రవేశపెట్టడానికి, నిర్వహించేటట్లు సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ బాబ్లు శ్రీరామమూర్తి నిన్న ఉదయం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలియ జేశారు.

కోర్సు వ్యవధి రెండేళ్లు. ఎస్. ఎస్. సి.లో ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులు. ఈ పాలిటెక్నిక్‌లలో 30 మంది అభ్యర్థులను చేర్చుకుంటారు. ఈ కోర్సు ఇదివరకు, నరసరావుపేట, సికింద్రాబాద్, కాకినాడ, గుంటూరు, హైదరాబాద్ పాలిటెక్నిక్‌లలో మాత్రమే వుంది.

నెల్లూరు జిల్లా కోటలో ప్రైవేట్ యాజమాన్యంలో సంగీత కళాశాల స్థాపనకు ప్రభుత్వం అనుమతి యిచ్చిందని, మంత్రి తెల్పారు.

మహబూబ్ నగర్ భారత సంస్కృతి మండలి అధ్యక్షుడు నిర్వహించ బడుతున్న సంగీత కళాశాలను, రాజమండ్రి మునిసిపాలిటీ శంకర సంగీత కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సంకల్పించినట్లు శ్రీ భాట్టం తెలియ జేశారు.

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల బడ్జెట్ కేటాయింపులు

హైదరాబాదు, అక్టోబర్ 8: వరంగల్ ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల పాలకవర్గం ఇటీవల ఇక్కడ సమావేశమై, 1975—76, 1976—77 సంవత్సరాలకు రు 153 లక్షల బడ్జెట్‌ను ఆమోదించింది సమావేశానికి సాంకేతిక విద్య, సాంఘిక సంక్షేమాల శాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

1975—76 బడ్జెట్ రూ. 72 లక్షల్లో దాదాపు రూ. 47 లక్షలు కేంద్రం. రూ. 25 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తాయి.

సాంకేతిక విద్యాశాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి యివాళ ఉదయం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేశారు.

ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశ్రామిక సలహా సంప్రతింపుల కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పరిశ్రమలు, పరిశ్రామికులు సాంకేతికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఈ కేంద్రం పరిశీలించి, వాటి నివారణోపాయాలను సూచిస్తుంది.

ఐక్యరాజ్యసమితి విద్య, సాంస్కృతిక సంస్థ సహకారంతో వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంట్రాప్రెనీర్ ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో పరిశోధన ప్రయోగశాలను ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రయోగశాల భవనం, సాధన సామగ్రికోసం రూ. 3.75 లక్షలు మంజూరు చేశారు: అధ్యాపకులు అవసరాలు తీర్చడానికి ఈ పరిశోధన ప్రయోగశాల ఉపయోగపడుతుంది. ఈ పరిశోధన ప్రయోగశాల ఉపయోగపడుతుంది.

ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలోని 3, 4 తరగతుల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువుభత్యం నిర్ణయం చేసిన వేతనం స్కేళ్లను అమలు చేయాలని పాలకవర్గం నిర్ణయించింది.

కిష్టగౌడ్ భూమయ్యలకు క్షమా: రాష్ట్రపతికి 136 లాయర్ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 9: నక్సలైట్ నాయకులు కిష్టగౌడు, భూమయ్యలపై ఉరిశిక్షలను రద్దుచేస్తూ వారికి క్షమాభిక్ష ప్రసాదించాలని 136 మంది సుప్రీంకోర్టు న్యాయవాదులు రాష్ట్రపతికి నిన్న విజ్ఞప్తి చేశారు.

ఈ నక్సలైటు నాయకులు పూర్వం క్షమాభిక్ష కోసం పెట్టుకున్న ఒక పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నరు, రెండవ పిటిషన్‌ను రాష్ట్రపతి నిరాకరించారు.

మాజీ ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు న్యాయమూర్తులు, బార్‌కౌన్సిల్ ఛైర్మన్, అనేకమంది ముఖ్యమయిన సీనియర్ న్యాయవాదులు ఈ విజ్ఞప్తిపత్రంలో సంతకాలు చేశారు. ఇందులో చాలా మంది మహిళలు కూడా వున్నారు.

ఈ నక్సలైటు నాయకులపై మరణ శిక్ష విధిస్తూ క్రిందికోర్టులు ఇచ్చిన తీర్పులను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సమర్థించింది. ఈ తీర్పులపై ప్రత్యేక అనుమతి కోరుతూ నిందితులు పెట్టుకున్న పిటిషన్‌ను సుప్రీం కోర్టు త్రోసిపుచ్చింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని న్యాయవాదులంతా కలసి రాష్ట్రపతికి ఈ విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు.

1972 నుండి వ్యత్యయపోసం ఎదురు చూస్తున్న ఈ నక్సలైట్లకు క్షమాభిక్ష ప్రసాదించాలని వీరంతా రాష్ట్రపతికి ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి తక్షణ పరిశీలనకోసం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను కూడా ఈ విజ్ఞప్తి పత్రానికి జత చేశారు.

కొడంగల్, అక్టోబరు 8: కొడంగల్‌లోని శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర దేవస్థానములో శరన్నవరాత్రి ఉత్సవాలు గత సోమవారం నుంచి ఆరంభమైనాయి.

మేధావులైన విద్యార్థులకు ఉపకార వేతనం

కర్నూలు, అక్టోబరు 7: ప్రతి పాఠశాలలోనూ 10 వ తరగతి, 7 వ తరగతి విద్యార్థులలో మేధావంతులైన వారికి ఉపకార వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు హరిజన, గిరిజన సంక్షేమమంత్రి శ్రీభాట్టం శ్రీరామమూర్తి పంచలింగాల గ్రామంలో సోమవారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు.

10 వ తరగతిలో ప్రతి పాఠశాలలోనూ ఒక విద్యార్థికి నెలకు రు. 100 చొప్పున, ఏడవ తరగతిలో ఇద్దరు విద్యార్థులకు నెలకు రూ. 50 వంతున అభించగలదని ఆయన తెలిపారు.

ఇదిగాక, 60 మార్కులకుమించి సంపాదించిన హరిజన విద్యార్థులకు కూడా ఉపకార వేతనాలను ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు.

కర్నూలు జిల్లాలోని పంచలింగాల, మీదివేముల, గూడూరు, దేవనూడ గ్రామాలలోని పేదలకు 315 ఇళ్ల స్థలాల పట్టాలు పంచిపెట్టారు.

ఒక్కొక్క ప్రాంతంలోనూ వెనుకబడిన తరగతులవారి నిష్పత్తి ప్రకారం, సంక్షేమ హాస్టళ్లలో వెనుకబడిన తరగతుల వారిని చేర్చుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

కర్నూలు సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు.

సంధ్యారాణి నందినీ సూపర్ బజారుకు, సంధ్యారాణి, గోపాలపేట, చాగల్‌మర్రి గ్రామాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

భారత్ - అమెరికా సమష్టి వ్యాపార మండలి

వాషింగ్టన్, అక్టోబరు 8: భారత్—అమెరికాల మధ్య వ్యాపారాన్ని పెంపొందించడానికిగాను సమిష్టి వ్యాపారమండలి నొకదానిని ఏర్పాటు చేయాలని భారత్ అమెరికా నిర్ణయించాయి.

నిన్న జరిగిన భారత్ అమెరికా సమిష్టి సంఘంగానూ దేశంలో ఈ నిర్ణయం జరిగింది. సమావేశం ముగిసిన అనంతరం వెలువడిన సమిష్టి ప్రకటనపై అమెరికా విదేశాంగ మంత్రి డా. కిసింజర్, భారత విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ సంతకం చేశారు.

పన్నుల విషయంపై ఒప్పందం చేసుకోడానికి చర్చలు జరపాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయం జరిగింది.

ఉభయవాయకులూ ఈ సమావేశంలో చేసిన ప్రసంగాలలో, వివిధ రంగాలలో పరస్పరం సహాయసహకారాలు అందించుకోడానికి రెండుదేశాలూ చేసిన నిర్ణయం ఉభయదేశాల మధ్య పరిపుష్టమైన, సామరస్యపూర్వక సంబంధాలను ఏర్పాటు చేసుకోడానికి దోహదం చేయగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఉభయదేశాల వ్యాపారపు పెద్దలమధ్య సహకారాన్ని, పరస్పర అవగాహనను పెంపొందించటానికి ఈ సమిష్టి వ్యాపారమండలం దోహదం చేయగలదని శ్రీ చవాన్ చెప్పారు.

రైల్వే టిక్కెట్ల రికార్డు అమ్మకం

న్యూఢిల్లీ, అక్టోబరు 8: ఈ ఏడాది ఆగస్టులో రైల్వేలు 23 31 కోట్ల టిక్కెట్లను అమ్మి కొత్తప్రమాణాన్ని సృష్టించాయి ఇది క్రిందటేడాది ఆగస్టులో అమ్మిన టిక్కెట్లకన్నా 3 4 కోట్లు ఎక్కువ, పోయినేడు ఆగస్టులో దేశం అంతటా 19 91 కోట్ల టిక్కెట్లను అమ్మడం జరిగిందని అధికార ప్రకటన తెల్పుతున్నది.

ఇందుకు ఆకస్మిక దాడులు జరిపి, టిక్కెట్లు తీసుకుండా ప్రయాణం చేస్తున్న వారిని పట్టుకోవడానికి తీవ్రంగా తనిఖీలు జరుపడమే ఇందుకు కారణం

కొత్తపద్ధతి పైవర్జీనియా పంటకు లైసెన్సులు: శివయ్య వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 7: వర్జీనియా ఫ్లూక్యూర్డ్ పొగాకు పండించేందుకు లైసెన్సుల పద్ధతి రాబోతున్నదని, ఇందువల్ల పొగాకు మితిమీరి పండించడం, నిల్వలు పేరుకొనిపోవడంవంటి సమస్యలు అరికట్టబడతాయని, సర్టిఫైడ్ రైతుల జాబితా తయారీలో అందరూ సహకరించాలని భారత పొగాకు ఉత్పత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వి. శివయ్య పత్రికా ప్రతినిధులు గోష్ఠిలో విజ్ఞప్తి చేశారు.

ఈ సంవత్సరం పంట పరిస్థితి, వాతావరణం, ఎరువుల ధరలు చాలా అనుకూలంగా ఉన్నాయని, 850 లక్షల కె. జి. ల కంటే పొగాకు ఎక్కువ ఉత్పత్తి చేస్తే మిగుళ్లు వల్ల రైతులు నష్టపోతారని అందుచేత ఇప్పుడు ప్రారంభమవుతున్న సీజనులో నల్ల రేగడి భూములలో పొగాకు నాట్లు వేయడం తగ్గించి, వప్పు ధాన్యాలు పండించడం శ్రేయోదాయకమని కూడా ఆయన సలహా యిచ్చారు.

ప్రపంచ బాంకునుంచి 45 కోట్ల డాలర్ల మేర 3 రుణాలు త్వరలోనే చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 7: ప్రపంచ బాంకు బృందంనుంచి 45 కోట్ల డాలర్ల మేరకు మూడు పెద్ద ఋణాలను పొందే విషయమై త్వరలోనే సంప్రతింపులు జరుగనున్నాయని నే డిక్కడ తెలియవచ్చింది.

ఇందులో 20 కోట్ల డాలర్లు పారిశ్రామిక దిగుమతులకు, 10 కోట్ల డాలర్ల ఎరువుల కర్మాగారాల విస్తరణకు విద్యుత్ సదుపాయాలకు 15 కోట్ల డాలర్లు ఉద్దేశించబడ్డాయి.

1976 సంవత్సరానికి పారిశ్రామిక దిగుమతులు అవసరాలను మదింపు చేయడానికి ప్రపంచ బ్యాంకు ప్రతినిధివర్గం ఇటీవల భారత దేశానికి వచ్చింది.

అక్రమ వ్యాపారుల అరెస్టు

బొంబాయి, అక్టోబరు 8 : సుగంధద్రవ్యాలు సారాయి అక్రమంగా రవాణాచేసే ఏడుగురిని బొంబాయి పోలీసు కమిషనర్ శ్రీ ఎస్ వి తల్హీవార్ ఆదేశంపై మైపాత్రేంది అరెస్టు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

కల్తీ నిరోధానికి రాజమల్లు విజ్ఞప్తి

తిరుపతి, అక్టోబరు 9: ఆహార పదార్థాల కల్తీ పట్టు ఒక క్రమపద్ధతిలో నిరసన తెలియజేస్తూ వుండాలని ఆరోగ్య, వైద్యశాఖల మంత్రి శ్రీ కె. రాజమల్లు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి వినియోగదారు పరిస్థితిని తీవ్రంగా పట్టించుకుని ఆహార వస్తువుల కల్తీని నిరోధించాలని, అది అతని కర్తవ్యమని ఆయన చెప్పారు. చిట్టచివరకు దీనివల్ల రోగాలు నివారింపబడగలవని ఆయన తెల్పారు. స్వ, వి.)

201 మంది వడ్డీ వ్యాపారస్తులు అరెస్ట్

ధన్‌బాద్. అక్టోబరు 9 : బొగ్గుగనుల ప్రాంతంలో ఈ మధ్య జరిపిన దాడులలో 204 మంది వడ్డీ వ్యాపారస్తులను అరెస్టు చేసినట్లు ధన్‌బాద్ డిప్యూటీ కమిషనర్ శ్రీ లక్ష్మణ్ శుక్లా చెప్పారు.

ఆరేసు యిసారిలో 101 మంది భారత్ కోకింగ్‌కోల్ లిమిటెడ్‌లో ఉద్యోగులని ఆయన చెప్పారు.

కొత్తపద్ధతి పైవర్జీనియా పంటకు లైసెన్సులు: శివయ్య వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 7: వర్జీనియా ఫ్లూక్యూర్డ్ పొగాకు పండించేందుకు లైసెన్సుల పద్ధతి రాబోతున్నదని, ఇందువల్ల పొగాకు మితిమీరి పండించడం, నిల్వలు పేరుకొనిపోవడంవంటి సమస్యలు అరికట్టబడతాయని, సర్టిఫైడ్ రైతుల జాబితా తయారీలో అందరూ సహకరించాలని భారత పొగాకు ఉత్పత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వి. శివయ్య పత్రికా ప్రతినిధులు గోష్ఠిలో విజ్ఞప్తి చేశారు.

ఈ సంవత్సరం పంట పరిస్థితి, వాతావరణం, ఎరువుల ధరలు చాలా అనుకూలంగా ఉన

ఉత్తరాలు

1976 పంచాంగము

మీకు కావలసినది పి. వి. మూర్తి, దానికి వారికీది ఎజంటువారు—2లక్షలకు 2రూపాయలు — తేడా ఉంది. వెంటనే ఆర్డరివ్వండి పాటు ప్రతి సమీపాయ ఎని ఫోటోకూడా పంపబడును.

నోటీసు

10-10-1975వ తేది జరుగవున్న తిరుపతి కాటన్ మిల్లు రేటుగుంటూరి యొక్క "టిప్" వేలము రద్దు చేయబడినది.

ఆక్టింగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు — ప్రాజెక్టు విభాగము

నాగార్జునసాగరు ప్రాజెక్టు — కుడి కాలువ

టెండరు నోటీసు నెం. 8/75-76

1 ఈ దిగువ మదింపారించిన పనులకు గాను సీలుచేసిన టెండర్లు నాగార్జున సాగర కుడికాలువ మూపరింటెండింగ్ ఇంజనీరువారికి, కారెంపూడి, పల్నాడుతాలూకా, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నందు 14—11—75 తేది సాయంత్రము గం. 4—00 వరకు తీసుకొనబడి అదే రోజు సాయంత్రము 4—30 గం.లకు వారిచేగాని, వారి సర్టిఫికేట్ అసిస్టెంటు వారిచేగాని తెరువబడును.

క్రమ సం	పనిపేరు	కాంట్రాక్టుకు డిపాజిట్ రు.50,000 కాంట్రాక్టుకు సెక్యూరిటీ డిపాజిట్ రు.50,000		టెండరు షెడ్యూళ్ల ఖరీదు	కాంట్రాక్టు సెక్యూరిటీ డిపాజిట్	టెండరు పెట్టుటకు కాలము
1	2	3	4	5	6	7
1	నాగార్జునసాగర్ కుడికాలువ కి. మీ. 127.348) (మై. 79.1.029)వద్ద అందరు బస్సులకు, లారీలు మరియు అప్రోచి చానల్సు త్రవ్వుట.	రూ. 1570	రూ. 1050	రూ. 31.30	రూ.పై. 4 నెలలు	1,2,3 తరగతులు
2	నాగార్జునసాగర్ కుడికాలువ కి. మీ. 129.462) (మై. 80.3.364)వద్ద అందరుబస్సులకు, లారీలు మరియు అప్రోచి చానల్సు త్రవ్వుట.	870	580	31.30	3 నెలలు	1,2,3 తరగతులు

2 టెండరు ఫారములకొరకు దరఖాస్తులు తేదీ 1—11—75లోపున ఈ ఆఫీసులో గాని, కెనాల్స్ డివిజన్ నెం.2, నెక్కలిక్కు గాని జీలుభాగున పంపబడియుండు.

3 టెండరు ఫారములు తేది 5—11—75 నుండి 10—11—75 వరకు పై ఆఫీసులో పనిచేయు దినములలో ఉదయం గం. 10.30 వి. నుండి సాయంత్రము గం. 5—00 వరకు యివ్వబడును.

4 కాంట్రాక్టు ఫారము — లంప్‌సమ్

5 టెండరు ఫారముల ఖరీదును సేల్ అండ్ అడ్వాన్సు ఆఫీసు, లింగంగుంట్లవారి పేర యే షెడ్యూల్డు బ్యాంకు లేక జాతీయము చేయబడిన బ్యాంకులోనైనను వర్తావారు పేట నందు చెల్లింపబడవట్లు క్రొత్త డిమాండు డ్రాఫ్టును కొని, పదరు (డ్రాఫ్టును టెండరు ఫారముల దరఖాస్తులో జతపర్చి సంపవలెను. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

6 టెండరు షెడ్యూలు కొనదలచిన వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునందు ఆయా పనులకు ఎదురుగా చూపబడిన తరగతికింద రిజిస్టరు చేయించుకొన్నవారై యుండవలెను. వారి రిజిస్ట్రేషను పత్రముల నకళ్ళను టెండరు ఫారముల దరఖాస్తులో జతపర్చి సంపవలెను.

7 నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్ మూపరింటెండింగ్ ఇంజనీరు, కారెంపూడి వారు ఒక్క టెండరుగాని, లేక మొత్తము టెండర్లుగాని విరాకరించుటకు పూర్తి హక్కు కలిగియున్నారు.

డి. శ్రీనివాసులు,
మూపరింటెండింగు ఇంజనీరు,
నాగార్జునసాగర్ కాలువ సర్కిలు
కారెంపూడి, పల్నాడుతాలూకా, గుంటూరుజిల్లా.

కారెంపూడి,
తేది 30—9—75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల (రహదార్లు-భవనములు) శాఖ

చిట్ టెండరు నోటీసు

No. 9/75-76 Date 23—9—75

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లంపన్ కాంట్రాక్టు పద్ధతిపై నూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి. భవన—రహదార్ల శాఖ విశాఖపట్టణంవారిచే సీలు వేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి.లో నమోదు చేయబడి పని కెదురుగా నుదహరించబడిన తరగతికి చెందిన కాంట్రాక్టర్లు మరియు పేరు పొందిన కంపెనీలవద్ద నుండి కోరబడుచున్నవి. టెండర్లు తి. 7—11—75 సాయంత్రం 3 గం. వరకు తీసుకొనబడును. అదేరోజున గం. 3—30 ని. లకు టెండర్లు తెరువబడును.

క్రమ సంఖ్య	పనిపేరు	టెండరులో పాటు సొమ్ము	ధరావత్తు సొమ్ము	టెండరు షెడ్యూళ్ల ఖరీదు	టెండరు పెట్టుటకు కాలము	కాంట్రాక్టర్ తరగతి
1	శరభన్నపాలెం నుంచి పెదవలస వరకు మెటలు లోడ్లు వేయుటలో సబ్ వర్కు:— కె. డి. పేట—చింతపల్లి లోడ్లు లో కి. మీ. 11 40 నుండి 23 80 వరకు డబ్ల్యు. బి. యస్. రీకన్‌స్ట్రక్షనింగ్ చేయుట	రు. 3300	రు. 2200	రూ. పై. 52.13	9 మాసములు	మూడవ తరగతి, అన్నీ కాంట్రాక్టర్లు

2 టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను తి. 25—10—75 వరకు తీసుకోబడు.

3) టెండరు షెడ్యూలు ఖరీదు '882 పి. డబ్ల్యు.డి. రెమునెన్సీ—3 ఆర్డర్ రెమునెన్సీ' జమచేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు జమచేసి చలాను రిజిస్ట్రేషను తాలూకు ధృవ పత్రముల నకలులతో కూడా సంపవలెను. క్రాసు చేసిన డిమాండు డ్రాఫ్టులుగాని, పోస్టులు ఆర్డర్లుగాని పై నుదహరించిన ఎగిక్యూటివ్ ఇంజనీరు వారి పేర చెమకట్టి జత పరచినవీ ఆమోదించబడును.

4 టెండరు పత్రముల కొరకు తి. 25—10—75 లోగా పంపిన సరియైన దరఖాస్తులకు. తి. 29—10—75 నుండి తి. 1—11—75 వరకు ఆఫీసు పని చేయు దినములలో గం. 10—30 ని. లనుండి సాయంత్రము గం. 5—00 వరకు నూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి. భవన—రహదార్ల శాఖ, విశాఖపట్టణము—13 వారి ఆఫీసులో టెండర పత్రములు లభ్యమగును. టెండరు పత్రములు పోస్టు ద్వారా పొందగోరువారు అపి పోస్టుతో పాటు 25 సెం.మీ. × 40 సెం.మీ. పైజు ఖాళీ కవరుపై సరియగు పోస్టులు స్టాంపులంటించి చిరునామా వ్రాసి జతపరచినచో పంపబడును. పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణమునైననూ చేరకపోయిననూ, ఆలస్యమైననూ నూపరింటెండింగు ఇంజనీరువారికి ఎట్టి బాధ్యత లేదు. నూపరింటెండింగు ఇంజనీరు ఏ కారణమునైననూ తెలుపకనవసరము లేకయే ఏ టెండరునైననూ తిరస్కరించు అధికారము పొందియున్నారు.

ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జమ చేసిన సొమ్ము వాపసు చేయబడదు.

(సం) టి. కృష్ణమూర్తి,
మూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
భవన—రహదార శాఖ, విశాఖపట్టణము—3.

DIPR No 1179/Advt/75

కర్నూలు మునిసిపాలిటీ

నోటిఫికేషన్

పారం నెం. 16

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) టవున్ ప్లానింగ్ చట్టం 1920 లోని 12వ సెక్షను క్రింద నోటిఫికేషను యొక్క ఎదురుగాను నోటీసు. (ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) టవున్ ప్లానింగ్ నిబంధనల రూలు 49వ నిబంధన ప్రకారం).

ఈ క్రింది నోటిఫికేషను ప్రభుత్వమువారి 31—7—75వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురింపబడినది.

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) టవున్ ప్లానింగ్ చట్టము 1920 (చట్టము VII ఆఫ్ 1920)యొక్క 12వ సెక్షను ప్రకారం సంక్రమించిన అధికారముల ప్రకారం ఆంధ్రప్రదేశ్ గవర్నరు 31—3—77వ తేదీ నుండుగా ఈ క్రింద పేర్కొన్నవిధంగా ఇచ్చాపురం, బూపాలపురం ప్రాంత టవున్ ప్లానింగ్ పథకము ప్రభుత్వ ఆమోదం నిమిత్తం తయారు చేయుటకు, ప్రచురించుటకు మరియు దాఖలు చేయుటకై కర్నూలు మునిసిపల్ కౌన్సిలు వారిని ఇందు మూలముగా కోరుచున్నారు.

సరిహద్దులు

ఉత్తరము: హంద్రి నది.

తూర్పు : హంద్రినది నుండి కర్నూలు—కడప కాలువ వరకు కల్నూరు గ్రామ తూర్పు సరిహద్దు.

దక్షిణం : కర్నూలు—కడప కాలువ.

పడమర : బూపూరావుపురం రోడ్డుకు ఎదురుగా గల స్థానమునుండి. అనగా: సర్వే నెంబరు 305 పొలానుకు అడ్డముగా ఆగ్నేయమూల మరియు కూలిపోయిన పాత సంతకు నడ్డ బూపూరపురం రోడ్డు తూర్పు వైపున హంద్రి నదివరకు.

(ఫారం నెం. 5 వ భాగము)

2. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) టవున్ ప్లానింగ్ చట్టము, 1920 యొక్క 17వ సెక్షనుక్రింద మునిసిపల్ కౌన్సిల్ లేక బాధ్యతగల అధికారి నుండి అనుమతి కొరకు దరఖాస్తు చేయకుండా పథకములో చేర్చబడిన ప్రాంతములో ఏ ఒక్కరూ నిర్దేశిత భవన నిర్మాణము చేయుట లేక పనిచేయుట లేక భూమి విషయములో కాంట్రాక్టు ప్రవేశించుట చేయరాదు.

3. 1920 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) టవున్ ప్లానింగ్ చట్టమునందలి 23వ సెక్షన్ ప్రకారము, యేదైనా ఒక టవున్ ప్లానింగ్ పథకము తయారు చేయుట ద్వారా యేదైనా ఒక ఆస్తి విలువ పెరిగినా లేక పెరుగునట్టి అవకాశము వున్నా, అట్టి ఆస్తిగల యజమానుని నుండి మునిసిపల్ కౌన్సిలువారు (సెక్షన్ 14 ప్రకారము ఈ స్కీము ప్రభుత్వము ఆమోదించిన మీదట ఒకనోటిఫికేషన్ (పచురించి) వార్షికపు బెటర్‌మెంటు సొమ్మును నిర్ణీతపు సంవత్సరములకుపరిధి వరకు, మరియు స్కీమునందు నిర్ణయింపబడిన విధముగా సమానమైన రేటు ప్రకారము వసూలు చేసికొనుటకు అధికారము గలిగియున్నారు. సెక్షన్ 25 నందలి సబ్‌సెక్షన్ (1) ప్రకారము, ఇట్టి బెటర్‌మెంటుకంటి బ్యూషన్, యే ఆస్తిమీదనైతే రావలెనో దాని మీదలాండ్ రెవిన్యూముందుగా చెల్లింపవలెనను నిబంధనకు లోబడి, ఫస్ట్‌చార్జి కాగలదు. మరియు ప్రతియేటా చెల్లింపునకు విధింపబడిన యీ సొమ్మును ఆరునెలలకు ఒక మారువంతున రెండు వాయిదాలలో వాయిదా ఒకటికి సంవత్సరపు మొత్తములో సగము వంతును చెల్లించవలెను.

4. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) టవున్ ప్లానింగ్ రూలు 66 ప్రకారము.

(1) సెక్షన్ 10 లేక 12 ప్రకారము నోటిఫికేషన్ ప్రకటింపబడిన తరువాత, యీ నోటిఫికేషన్ ప్రకారము, పరిమితమగు ప్రాంతమునందలి యే ఆవరణము యొక్క హక్కు గాని యేవ్యక్తి చేగాని యితరులకు మార్చబడిన యెడల, అట్టు తన హక్కును మార్చిన వ్యక్తి యీ మరియు అట్టి హక్కును మార్చుకొనునట్టి వ్యక్తి యీ తమ మార్పుదల పత్రము వ్రాసుకొన్న మూడు నెలల్లోగా లేక అది రిజిస్టరు కావలసినదైన యెడల రిజిస్టరైన తరువాతగాని లేక యెట్టి పత్రము అను వ్రాసికొనక పోయినా మార్పుదల చేయబడిన తరువాత, యీ మార్పుదల విషయమై మునిసిపాలిటీకి చెందిన ఎగ్జిక్యూటివ్ అధికారికి నోటీసుద్వారా తెలియ జేయవలెను.

(2) సెక్షన్ 10 లేక 12 ప్రకారము నోటిఫికేషన్ ప్రకటింపబడిన తరువాత,యీ నోటిఫికేషన్ పరిధిలోనికి రాగల యే ఆవరణము యొక్క యజమానిగాని చనిపోయిన యెడల చనిపోయిన వ్యక్తికి వారసుడుగా యెవరికైతే ఆ ఆవరణపు హక్కు సంక్రమించునో లేక యితర విధముల సంక్రమించినా, అట్టి వారు, అట్టి మార్పుదల విషయమై వ్రాత మూలకముగా నోటీసును మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ అధికారికి చనిపోయిన తేదీ లగాయతు ఒక యేడాదిలోగా తెలియ జేయవలెను.

(3) ఈనిబంధన ప్రకారము ఇవ్వవలసిన నోటీసు మునిసిపాలిటీ యెగ్జిక్యూటివ్ అధికారి తెలియ జేయబడు పారమునందుంటూ మార్పుదల చేసిన వారు లేక కొనుటలుపొందిన వారు అవసరమునుసరించి, కోరబడినయెడల, మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ అధికారియెదుట నై మార్పుదలకు సంబంధించిన పత్రములను మార్పుదల ఋజువు పర్చుటకై దాఖలుచేయ వలసియుండును.

(4) మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్‌అధికారికి పైన తెలుపబడిన విధముగా నోటీసు యివ్వకుండా మార్పుదల చేసిన యెడల, అట్టి అజాగ్రత్తవలన చెల్లించవలసిన జరిమానా కాకుండా, మార్పు చేయబడిన ఆవరణమీద విధింపబడగల టెటర్‌మెంటు కాంట్రిబ్యూషన్‌గూడా తాను నోటీసు యిచ్చువరకు లేక, మునిసిపల్ రికార్డులందు మార్పుదల గుర్తింపబడు వరకు, చెల్లింపవలెను నిబంధనలో యే షరతు కూడా యీ క్రింది వారికి అన్వయించదు.

(1) ఇట్టి కాంట్రిబ్యూషన్ చెల్లింపునకు మార్పుదల చేసిన వారి బాధ్యత లేక

(2) సెక్షన్ 25 నందలి సబ్ సెక్షన్ (1) క్రింద కౌన్సిలు వారికి గల ప్రభుత్వ క్షేయము.

(సం) ఎస్. ఈశ్వరయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఆఫ్ మునిసిపాలిటీ.

మునిసిపల్ ఆఫీసు, కర్నూలు
తే:27.9.75.

వేలము ప్రకటన

ప్రకాశ్ & కం. పాస్‌బోకర్ నెం. 8/180 బజారువీధి, తిరుపతి లైసెన్స్ నెం.27CGR వీరివద్ద కుదువపెట్టిన నగలు వాయిదా పోయిన నందున్నవిని నానను తీసుకొనవలసిన కుదువ నగలను తిరుపతి, బజారువీధి, నెం. 8/180 వద్ద 15—10—75 తేదీ ఉదయం 10 గంటల నుండి బహిరంగముగా యేలం వేయబడును.

నటుకల శ్రీరాములు శెట్టి,
ప్రభుత్వము అనుమతించిన యేలందారు
నెం. 12—6—144 బజారువీధి,చిత్తూరు.

టెక్నికల్ ఎడ్యుకేషన్

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌వారిచే నడుపబడుచున్న 1.అగ్రికల్చర్, 2.డ్రాయింగ్ 3. టెక్సుటైల్ నేటింగ్, 4.కటింగ్ అండ్ టైలరింగ్ లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్షలకు తెలుగులో 4 నెలల శిక్షణ. 8వ తరగతి పాస్, పి.యు.సి, ఎస్.ఎస్.సి. మెట్రిక్ ఇంటర్మీడియెట్ పాస్ లేక ఫెయిలయిన విద్యార్థిని, విద్యార్థులనుండిదరఖాస్తుల కోరబడుచున్నవి. హాస్టలు కలదు. రాయితీతో నిమిత్తంలేదు. ఈ కోర్సులు పాసయినవారు అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్‌లోను,హైస్కూలు నందు పంచాయితీసమితులలోను (క్రాఫ్ టీచర్స్ ఫీల్డ్ మెన్‌గను, డ్రాయింగ్ టీచర్సుగాను,కుట్టు పని ఉపాధ్యాయులుగాను, టెక్సిస్టులుగనువనిచేసి నెలకు రు. 250 నుండి 350 వరకు జీతం పొందవచ్చును. ఉద్యోగముల గ్యారంటీగాపొంద వచ్చును. అనంతపూర్, మచిలీపట్నం,విజయవాడ,గుంటూరు, నెలూరు,కర్నూలు,హైదరాబాద్ వరంగల్, కడప, శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, కరీంనగర్, చిత్తూరు, మహబూబ్‌నగర్ మొదలైన పెంటరలో నిరీక్షణకు పోజరు కావచ్చును.

పూర్తి వివరములకు అప్లికేషనులకు రు. 2—00 ఎం. ఒ. చేసి పొందవచ్చును.

Principal, S. R. T. Institute,
RAZOLE, E. G. Dt. (A. P.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇండియన్ మెడిసన్స్ & హోమియోపాథి

1975—76 సంవత్సరమునకు డా. గురురాజ గవర్నమెంటు హోమియోపతి మెడికల్ కాలేజి, గుడివాడ, డా. జె.నూర్య గవర్నమెంటు హోమియోపతి మెడికల్ కాలేజి, హైదరాబాదు మరియు అమరజీవి పొట్టి శ్రీరాములు గవర్నమెంటు హోమియోపతి మెడికల్ కాలేజి, హైదరాబాదులలో డి. హెచ్. యం. ఎస్. కోర్సులలో ప్రవేశములకు కాలపరిమితి పొడిగింపు.

డా. గురురాజ గవర్నమెంటు హోమియోపతి మెడికల్ కాలేజి, గుడివాడ, డా. జె.నూర్య గవర్నమెంటు హోమియోపతి మెడికల్ కాలేజి హైదరాబాదు మరియు అమరజీవి పొట్టి శ్రీరాములు గవర్నమెంటు హోమియోపతి మెడికల్ కాలేజి, హైదరాబాదులలో డి.హెచ్. యం. ఎస్. డిప్లొమా కోర్సులలో ప్రవేశము నకు దరఖాస్తులు అందుకొను చివరి తేదీ 15—10—1975 సాయంత్రం 4 గంటల వరకు పొడిగింపబడినదని ఇందుమూలముగా తెలియజేయడమైనది. వివరములు, ప్రాస్పెక్టసు మరియు దరఖాస్తు పత్రములు వగైరాలను ఆయా డిస్పిపాల్‌లనుండి పొందవచ్చును.

(సం) బి. ఎల్. నరసింహులు,
డైరెక్టర్
ఇండియన్ మెడిసన్స్ & హోమియోపతి,
హైదరాబాదు — ఆంధ్రప్రదేశ్.

DIPR No. 1184/Advt/75

మోడరన్ రూఫింగ్స్ లి.,

ఫ్యాక్టరీ మరియు రిజిస్టర్డు ఆఫీసు
తాడేపల్లి
పడమర నిడదవోలు, వెస్ట్ గోదావరి జిల్లా (ఆం.ప్ర)

నోటీసు

(సెక్షన్640-బి, కంపెనీలచట్టప్రకారము)

కంపెనీ సభ్యులకు,

కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయములో తేది 22 సెప్టెంబరు, 1975 వ తేదిన జరిగిన కంపెనీఅయిదవవార్షిక సర్వసభ్యసమావేశములో ఆమోదింపబడిన నిర్యమనిబంధనల ప్రకారము శ్రీ కె. రామారావుగారు మేనేజింగ్ డైరెక్టరుగాను, శ్రీ బి. లక్ష్మీపతిగారు హోల్‌టైమ్ డైరెక్టరుగా నియమింపబడిరి. కంపెనీచట్ట ప్రకారము పై నియామకములను కేంద్ర ప్రభుత్వముఆమోదముపొందుటకై దరఖాస్తు పంపబడుచున్నదని ఇందుమూలముగా తెలియ చేయడమైనది. బోర్డువారి ఆదేశానుసారము

(సం.) కె. రామారావు,
మేనేజింగ్ డైరెక్టరు.

తిప్పి: 1 అక్టోబరు, 1975

ఆంధ్రప్రదేశ్ స్టాంపు వెండర్ల వెల్‌ఫేర్ అసోసియేషన్,

మార్కాపురం

రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో పై సంఘము మహాసభలు నవంబరులో జరుపుటకు నిర్ణయించినదని అందరికి తెలుసు. సదరు నిర్వాహకుల కార్యక్రమమును అర్థిక మదరులను సమకూర్చుటకు యీ క్రింద కమువరచిన జిల్లాలలో ఆయా కేంద్రాలలోని తాలూకా కార్యాలయాలలో అధ్యక్షి కార్యదర్శులతో సమావేశములు ఏర్పాటు చేశాము. కాన ఆయాజిల్లాల సభ్యులు తప్పక హాజరై చక్కని కార్యక్రమమునకు అన్ని విధాల సహకారమందించ ప్రార్థన.

తేదీ,	జిల్లా	సెంటరు
వేళ సా. 5 గం.		
11.10.75	గుంటూరు	గుంటూరు
13.10.75	కృష్ణా	విజయవాడ
15.10.75	ప. గోదావరి	ఏలూరు
17.10.75	తూ.గోదావరి	కాకినాడ
19.10.75	విశాఖపట్నం	విశాఖపట్నం
21.10.75	శ్రీకాకుళం	శ్రీకాకుళం

మిగతా జిల్లాలకు తేదీలు తరువాత ప్రకటించబడును.

(గంధే సత్యనారాయణ,
ప్రధాన కార్యదర్శి.
మార్కాపురం, తేది 4.10.75.

వీలునామా నోటీసు

Will Case No. 1 of 1975

వీలునామా రిజిస్ట్రేషను

ప్రకాశంజిల్లా గిద్దలూరు తాలూకా గిద్దలూరు గ్రామ కాపరస్తురాలు బొంతా పుల్లారెడ్డి భార్య శ్రీమతి రంగమ్మ తన స్థిరాస్తులు అనగా ప్రకాశం జిల్లా గిద్దలూరు గ్రామ రెడ్డిపల్లి, మోదంపల్లె గ్రామాలలో వుండేయావత్తు స్థిరాస్తులు తన తదనంతరం తన భర్త బొంతా పుల్లారెడ్డి అనగా అవతరం కోడలు రాజమ్మ ఆమె అవతరం ఆమె కుమార్తె సదాశాంతికి ఇంకా తన కోడలుకు కలుగబోవు సంతతికి చెందులాగున ఒక వీలునామాను 1975 సంవత్సరం ఆగస్టు నెల 2వ తారీఖున వ్రాయించి చనిపోయినట్లు చెప్పుచూ సదరు వీలునామాను గిద్దలూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు నిమిత్తం బొంతా పుల్లారెడ్డి (తేది30—9—75a) దాఖలు చేసినాడు. సదరు వీలునామా ఉత్పత్తి విషయమై 1975 సంవత్సరం నవంబరు నెల 14వ తారీఖు పగలు 11 గంటలకు విచారణ జరుగును గనుక ఆక్షేపణదారులు సదరు తేదీకి 10 రోజులు ముందుగా హాజరై తమ పాట్లకు సమంజసలు చేయించుకొన వచ్చును.

యన్. సదాశివయ్య,
సబ్‌రిజిస్ట్రారు, గిద్దలూరు,
సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు, తేది 30.9.1975.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, అక్టోబరు 8: బంగారం తులం	రూ.	660—00
వెండి 1 కిలోగ్రాం	,,	1210—00
,, 10 గ్రాములు		12—50

హైదరాబాద్ నూనెగింజల మార్కెట్

హైదరాబాద్ అక్టోబరు 8: నూనె గింజల మార్కెట్టులో శుక్రవారం పోటెంగ ధరలు ఇలా ఉన్నాయి

నువ్వుగింజలు	రు.	152—00
,, నూనె	రు.	34—00
,, పిట్టు	రు.	34—00
వేరుశనగ గింజలు	రు.	230—00
,, నూనె	రు.	68—00
,, పిట్టు	రు.	57—00

'ఎండ్రిన్' ఘాటుకు స్పృహతప్పిన వైనం

బూర్గంపాడు, అక్టోబరు 8: ఖమ్మం జిల్లా బూర్గంపాడు తాలూకా, నాగినిపల్లి గ్రామ "పడావతుబాలు" అనే రంబాటి చేలలో ఎండ్రిన్ మందు "స్పేరే"తో కొట్టి పొయంత్రము యింటికి వచ్చి స్పృహలప్పి పడిపోయారు. వెంటనే ఆతని బూర్గంపాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చి డాక్టర్ చాబురాస విపిత్ర చేలగా రోగి కోలుకుంటున్నట్లు, తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. 21/75

ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసులో కెమికల్ ఎగ్జామినర్లుగా యిరువురిని సరాసరి యమింపబడుటకై 6—11—75 సా. 5 బజల వరకు దరఖాస్తులు కోరడమైనది.

అర్హతలు : కెమిస్ట్రీలో మొదటి లేక రెండవ తరగతి ఎం. ఎస్. సి. డిగ్రీ లేదా ఎం. ఫారం డిగ్రీ. (2) కనీసం 165 సెం.మీ. ఎత్తు, పొడిగి శీఘ్రసమయ చాతి చుట్టుకొలత కనీసం 81 సెం. మీ. చాతి కనీస విస్తరణ 5 సెం. మీ. పొందవలెను. వయసు : 1 జూలై 1975 నాటికి 18 సంవత్సరములకు ఎంచి, 26 సంవత్సరములకులోపు వుండ కూడదు. జీతం స్కేలు: రు. 600—30—960—35—1000. పూర్తి వివరములు, దరఖాస్తు ఫారములను పుద్యోగము పేరును సూచిస్తూ వ్రాత పూర్వకమైన అభ్యర్థనను దాఖలు చేసుకొని సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్—500001 వారి నుంచి పొందవలెను. సదరు అభ్యర్థనలోబాటు అపిస్టాంపు సెక్రటరి, ఆంధ్రప్రదేశ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్, పేర్కు, తేదీ, 2—10—75 కు తర్వాత తీసుకొన్న క్రాస్ చేసిన 1 రూపాయి విలువ గల ఇండియన్ పోస్టల్ ఆర్డరును మరియు స్వంత చిరునామా గలిగి 1 రూపాయి విలువ గల స్టాంపులు అంటించిన 25 × 10 సెం. మీ. కవరును జతపర్చవలెను. సదరు కవరుపైన పుద్యోగము పేరు, ప్రకటన నెంబరు, తేదీ వ్రాయవలెను. సక్రమంగా లేని అభ్యర్థనలు పరిశీలించబడవు.

కావలెను

ఖైరతాబాద్ హైదరాబాదు నగరం నుండి నెలవిడుదుతున్న 'ఈనాడు' లెలుగు దిన పత్రికకు హైదరాబాదు, సికింద్రాబాదు నగరములలోని వివిధ ప్రాంతములలోపంపిణీ చేయుడానికి సొంత సైకిలుండి డిపాజిట్ కట్టు గలిగి 8వ తరగతి వరకు చదివినవారు ఈ క్రింది వారికి దరఖాస్తును అందజేసి సంప్రదించ వచ్చును.

ఉషోదయ న్యూస్ ఏజన్సీస్
C o ఈనాడు ఆఫీసు,
విద్యుత్ సౌధ ఆఫీస్ ప్రక్కన, హైదరాబాదు

హైకో ఫ్యాబ్రిక్స్

దసరా పండుగ ప్రత్యేక విక్రయాలు

14-10-75 వరకు మాత్రమే !

10%

రూ. 1టికి 10 పైసల ప్రత్యేక రిబేటు

మా అన్ని విక్రయశాలలో ఇవ్వబడుచున్నది.
యీ సదవకాశమును వినియోగించుకొనుటకు మీకు సమీపములో గల హైకో ఫ్యాబ్రిక్స్ విక్రయశాలకు విచ్చేయగోరుచున్నాము.

బి. శ్రీరాములు, B.Sc., L.L.B. చైర్మెన్.



దీపాల పండుగ మీకు దేదీప్యమానముగా ఉండగోరుతున్నాము !

దీపావళి కానుక

రు.5,00,000 7600 బహుమతుల్లో

మొదటి బహుమతి రు. ఒక లక్ష

రెండవ బహుమతి రు. 10,000 లేక

ఒకదంపతుల జంట లండన్‌కు విమానంపై వెళ్ళి వచ్చుటకు టిక్కెట్టు,

మూడవ బహుమతి రు. 4000 లేక టివి. సెట్

ప్రతి 1000 టిక్కెట్లకు గ్యారంటీగా 5 బహుమతులు

NUNGE

72 వ డ్రా 30—10—1975

యస్. యల్. ధాని, డైరెక్టరు,
హర్యానా స్టేట్ లాటరీస్,
చండీగఢ్.

మిని డ్రా 15—10—1975

శ్రీశైల దేవస్థానము - శ్రీశైలము

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనికి, రిజిస్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు శ్రీశైల దేవస్థానము, కార్య నిర్వహణాధికారి శ్రీశైలములోని వారి కార్యాలయము తేది 18 10 75 సాయంకాలము 4 గంటల వరకు తీసుకొనబడును. టెండర్లు పైన తెలిపిన తేదీ సాయంకాలం 5 గంటలకు కార్యనిర్వహణాధికారిగారిచే అప్పుడువున్న టెండరర్ల ఎదురుగా టెండర్లు తెరువబడును. వాటిని శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాధికారి, శ్రీశైలము వారు పరిశీలించి కవరుపై పై భాగమున టెండరుదారు పేరు, పని పేరు వ్రాయవలెను. టెండరుదారులు టెండరుతోబటు శ్రీశైలమునకువచ్చి ప్లాను, రాయి రప్పలకు ప్రదేశము చూచుకొనవలయును

క్ర. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు సెక్యూరిటీ డిపాజిట్టు	టెండరు డాక్యుమెంటు విలువ	టెండరు పెట్టవలసిన కాలము
1.	వెంకయ్య పత్రము రూ. గ్రామదేవస్థానమునే నిర్మింపబడు సింగిల్ రూము కాటేజి.	18600	930	15	5 నెలలు

టెండరు షెడ్యూలు, షరతులు, జారీచేయు కాలపరిమితి తేది 10—10—75నుండి 15—10—75 వరకు టెండర్ల స్వీకరించు ఆఖరుతేది 18—10—75 సాయంకాలము 4 గం. వాటిని అదేరోజు సాయంకాలము 5 గంటలకు తెరువబడును. టెండరు ఫారము ఇతర షరతులు కార్యనిర్వహణాధికారి కార్యాలయములో పబ్లిక్‌సెలవురోజులు మినహా, మిగతా రోజులలో, ఆఫీసు వేళలో తీసుకొనవచ్చును.

ఈ కారణము తెలపకయే ఏ టెండరు కానిదో అన్నిటిని నిరాకరించు హక్కు కార్యనిర్వహణాధికారికి, కలదు.

(సం.) వి. సీతారామయ్య,
కార్యనిర్వహణాధికారి,
శ్రీశైలం దేవస్థానము, శ్రీశైలము.

శ్రీశైలము,
తేది 28—9—75.

నంద్యాల మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింద కనబరచిన పనులకుగాను 20—10—75 వతేదీ సాయంత్రము 4.00 గం.వరకు మున్సిపల్ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు వద్దనే గాని లేక వారి అనుమతి పొందబడిన వారిచే గాని టెండర్లు తీసుకొనబడి, అదే దినము సాయంత్రము 4.30గంటలకు టెండర్లు తెరువబడును. ఒక్కొక్క టెండరు ఫారము దాటికి ఎదురుగా తెలిపిన రేటుకు 17—10—1975 తేదీ వరకు పొందవచ్చును. మరియు ఇతర వివరములు ఆఫీసు పనివేయు కాలములో మున్సిపల్ ఇంజనీయరు గారి ఆఫీసునుంచి పొందవచ్చును ఈ పనులకు 2½% చొప్పున టెండరు డిపాజిట్టు మున్సిపల్ ట్రెజరీయందు చెల్లించి పనానంబరు పేర్కొని టెండరు పెట్టవలయును టెండరు ఏ కారణము తెలుపకయే అమోదించుటకు లేక నిరాకరించుటకు కమున్సిలు వారికి పూర్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

"50"

Form STU స్కీం నెం.141/75

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యమును దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, చాలినంతగాను, పొదుపుగాను, సక్రమ పద్ధతిలోనూ రోడ్డు రవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది ప్రాంతము మార్గములకు సంబంధించిన షెడ్యూల—I లో తెలుపబడిన ప్రకారము రోడ్ ట్రాన్సుపోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయముతో నున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి 1939 మోటారు వాహనముల చట్టంలోని 68సి సెక్షన్ క్రింద ప్రజల ఎరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు-I

1 ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గము — అమలాపురం—ముత్యాలపాలెం

షెడ్యూలు-II

1. మార్గం (బయలుదేరు స్థలం, గమ్య స్థానం, మార్గములోని ముఖ్య స్టేషనులు మరియు మార్గం దూరం) — అమలాపురం—ముత్యాలపాలెం. (వయా) అంబాజీపేట, గన్నవరం, పాదలాడ, రాజోలు, పాదలాడ, జగ్గన్నపేట, ములికి పల్లి, పొన్నమండ (37 కి. మీ.)

2 ప్రాంతము (మార్గముల పేరు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానము మరియు మార్గ మధ్యములో నున్న స్టేషనులు మరియు మార్గం దూరం)

3 టవును సర్వీసా లేక మఫిషిల్‌సర్వీసా లేదా రెండూ చేరా

4 ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి మార్గంనందు గరిష్ఠ లేక కనిష్ఠంగ నిర్వహించదలచిన బండ్ల సంఖ్య

(ఎ) గరిష్ఠ సంఖ్య
(బి) కనీస సంఖ్య
(సి) టైపు
(డి) కెపాసిటీ

5 ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణాసంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన కనిష్ఠ మరియు గరిష్ఠ ట్రిప్పుల సంఖ్య

(ఎ) గరిష్ఠ సంఖ్య
(బి) కనీస సంఖ్య
(సి) టైపు
(డి) కెపాసిటీ

6 సర్వీసుల సక్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడ్డ బస్సుల సంఖ్య

7 బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్సుకు, మరామత్తులకు చేయదలచిన ఏర్పాట్లు

8 ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు

9 మార్గంలోగల స్టాండులు హాల్టులందు బస్సుల రాకపోకల తెలియపరచు టైమ్ టేబులు ప్రదర్శించబడు ఏర్పాటు

10 ప్రయాణికులతోపాటు సరుకులను కూడా తీసికొనిపోవుటకు అనుమతించెదరా?

11 రాష్ట్ర, రవాణా సంస్థ ఇవ్వదలచిన సమాచారము

(సం) అజిత్‌సింగ్,
హైదా: జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (రాష్ట్ర యాజమాన్య రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్—20.
తేది: 22—9—1975.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

"50"

Form STU స్కీం నెం. 142/75

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యమును దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, చాలినంతగాను, పొదుపుగాను, సక్రమ పద్ధతిలోనూ రోడ్డు రవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది ప్రాంతము—మార్గములకు సంబంధించిన షెడ్యూలు—Iలో తెలుపబడిన ప్రకారము రోడ్డు ట్రాన్సుపోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయముతోనున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి, 1939, మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు — I

1 ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గము — అమలాపురం—అంతర్వేది

షెడ్యూలు — II

1 మార్గం, (బయలుదేరుస్థలం, గమ్యం స్థానం, మార్గములోని ముఖ్య స్టేషనులు మార్గం దూరం) — అమలాపురం—అంతర్వేది (వయా) అంబాజీపేట, గన్నవరం, పాదలాడ, రాజోలు, శివకోడు, మలికిపురం, మోరి, మలికిపురం, సేకిసెట్టిపాలెం, కేశవదాసు పాలెం, (62 కి. మీ.)

2 ప్రాంతము (మార్గముల పేరు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానము మరియు మార్గ మధ్యనున్న స్టేషనులు మరియు మార్గం దూరం,)

3. టవును సర్వీసా లేక మఫిషిల్‌సర్వీసా లేదా రెండూ చేరా.

4. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి మార్గంనందు గరిష్ఠ లేక కనిష్ఠముగా నిర్వహించదలచిన బండ్ల సంఖ్య

(ఎ) గరిష్ఠ సంఖ్య
(బి) కనీస సంఖ్య
(సి) టైపు
(డి) కెపాసిటీ

5. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణాసంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన కనిష్ఠ మరియు గరిష్ఠ ట్రిప్పుల సంఖ్య

(ఎ) గరిష్ఠ సంఖ్య
(బి) కనీస సంఖ్య
(సి) టైపు
(డి) కెపాసిటీ

6. సర్వీసుల సక్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడ్డ బస్సుల సంఖ్య

7. బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్సుకు, మరామత్తులకు చేయదలచిన ఏర్పాట్లు.

8. ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు.

9. మార్గంలోగల స్టాండులు హాల్టులందు బస్సుల రాకపోకల తెలియపరచు టైమ్ టేబులు ప్రదర్శించబడు ఏర్పాటు.

10. ప్రయాణికులతోపాటు సరుకులను కూడా తీసికొనిపోవుటకు అనుమతించెదరా?

11. రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము.

(సం) అజిత్‌సింగ్,
హైదా: జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (రాష్ట్ర యాజమాన్య రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్—20.
తేది : 22—9—1975.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

"(50)"

Form STU స్కీం నెం. 143/75

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యమును దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, చాలినంతగాను, పొదుపుగాను, సక్రమ పద్ధతిలోనూ రోడ్డు రవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది ప్రాంతము మార్గములకు సంబంధించిన షెడ్యూలు—Iలో తెలుపబడిన ప్రకారము రోడ్ ట్రాన్సుపోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయముతో నున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి 1939 మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు — I

1. ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గము:— అమలాపురం—పెద్దపట్నం

షెడ్యూలు-II

1. మార్గం (బయలుదేరు స్థలం, గమ్యస్థానం, మార్గములోని ముఖ్య స్టేషనులు మరియు మార్గం దూరం) — అమలాపురం—పెద్దపట్నం (వయా) అంబాజీపేట, గన్నవరం, పాదలాడ, రాజోలు, పాదలాడ, జగ్గన్నపేట, మానేపల్లి (39 కి. మీ.)

2. ప్రాంతము (మార్గముల పేరు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానము మరియు మార్గ మధ్యములో నున్న స్టేషనులు మరియు మార్గం దూరం)

3. టవును సర్వీసా లేక మఫిషిల్‌సర్వీసా లేదా రెండూ చేరా. — మఫిషిల్ సర్వీసు—స్టేజి క్యారేజి

4. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి మార్గంనందు గరిష్ఠ లేక కనిష్ఠంగ నిర్వహించదలచిన బండ్ల సంఖ్య — ప్రతిపాదింపబడిన మార్గముమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించియు, మరియు ప్రతిపాదింపబడిన యీ మార్గముమీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించియూ యీ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుపు ప్రతిపాదింపబడి యున్నది.

(ఎ) గరిష్ఠ సంఖ్య
(బి) కనీస సంఖ్య
(సి) టైపు
(డి) కెపాసిటీ

2
1
సెలూన్.
44 నుండి 60 సీటింగ్ కెపాసిటీ,

ప్రతిపాదింపబడిన మార్గము మీద స్టేజి కారేజి పర్మిట్లు పొందిన యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించియూ మరియు ప్రతిపాదింపబడిన మార్గముమీద పూర్తిగాలేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించియూ యీ క్రింద తెలుపబడిన సంఖ్యలో రౌండ్ ట్రిప్పులు నడుపుటకు ప్రతిపాదింపబడినది.

గరిష్ఠ సంఖ్య—6
కనీస సంఖ్య—3

5. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి మార్గంనందు గరిష్ఠ లేక కనిష్ఠముగా నిర్వహించదలచిన బండ్ల సంఖ్య

(ఎ) గరిష్ఠ సంఖ్య
(బి) కనీస సంఖ్య
(సి) టైపు
(డి) కెపాసిటీ

6. సర్వీసుల సక్రమనిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడు బస్సుల సంఖ్య

7. బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్సుకు, మరామత్తులకు చేయదలచిన ఏర్పాట్లు.

8. ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు.

9. మార్గంలోగల స్టాండులు హాల్టులందు బస్సుల రాకపోకల తెలియపరచు టైమ్ టేబులు ప్రదర్శించబడు ఏర్పాటు.

10. ప్రయాణికులతోపాటు సరుకులను కూడా తీసికొనిపోవుటకు అనుమతించెదరా?

11. రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము.

(సం) అజిత్‌సింగ్,
హైదా: జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (రాష్ట్ర యాజమాన్య రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్—20
తేది: 22—9—1975

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

"(50)"

Form STU స్కీం నెం146/75

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, చాలినంతగాను పొదుపుగాను, సక్రమ పద్ధతిలోనూ రోడ్డు రవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది ప్రాంతము—మార్గములకు సంబంధించిన షెడ్యూలు—Iలో తెలుపబడిన ప్రకారము రోడ్డు ట్రాన్సుపోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయముతోనున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి 1939 మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు — I

1. ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గము :— అమలాపురం—వల్లంకుర్రు.

షెడ్యూలు- II

1. మార్గం, (బయలుదేరుస్థలం, గమ్యస్థానం, మార్గములోని ముఖ్య స్టేషనులు మార్గం దూరం.) — అమలాపురం— వల్లంకుర్రు (వయా) శిరిపల్లి, ముక్తేశ్వరం, శివల, మామిడి, అనంతవరం, మామిడిచెరువు, చెయ్యేరి, గడ్డన్నపల్లి (45 కి. మీ.)

2. ప్రాంతము (మార్గముల పేరు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానము, మరియు మార్గ మధ్యనున్న స్టేషనులు మరియు మార్గం దూరం)

3. టవును సర్వీసా లేక మఫిషిల్‌సర్వీసా, లేదా రెండూ చేరా.

4. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి మార్గంనందు గరిష్ఠ లేక కనిష్ఠముగా నిర్వహించదలచిన బండ్ల సంఖ్య — మఫిషియల్‌సర్వీసు—స్టేజి క్యారేజి

ప్రతిపాదింపబడిన మార్గము మీద స్టేజి క్యారేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న యితర వ్యక్తులను అందరిని పూర్తిగా మినహాయించియూ, మరియు ప్రతిపాదింప బడిన యీ మార్గము మీద, పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గముల మీద స్టేజికారేజి పర్మిట్లు పొందియున్న వారిని పూర్తిగా మినహాయించియూ యీ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుపు ప్రతిపాదింప బడి యున్నది.

(ఎ) గరిష్ఠ సంఖ్య
(బి) కనిష్ఠ సంఖ్య
(సి) టైపు
(డి) కెపాసిటీ

2
1
సెలూన్.
44 నుండి 60 సీటింగ్ కెపాసిటీ,

ప్రతిపాదింప బడిన మార్గము మీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొంది యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించియూ మరియు ప్రతిపాదింపబడిన మార్గముమీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గముల మీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించియూ యీ క్రింద తెలుపబడిన సంఖ్యలో రౌండ్ ట్రిప్పులు నడుపుటకు ప్రతిపాదింపబడినది.

గరిష్ఠ సంఖ్య—6
కనిష్ఠ సంఖ్య—3

5. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణాసంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన కనిష్ఠ మరియు గరిష్ఠ ట్రిప్పుల సంఖ్య

(ఎ) గరిష్ఠ సంఖ్య
(బి) కనిష్ఠ సంఖ్య
(సి) టైపు
(డి) కెపాసిటీ

2
1
సెలూన్.
44 నుండి 60 సీటింగ్ కెపాసిటీ,

ప్రతిపాదింప బడిన మార్గము మీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొంది యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించియూ మరియు ప్రతిపాదింపబడిన మార్గముమీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించియూ యీ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుపు ప్రతిపాదింపబడియున్నది.

గరిష్ఠ సంఖ్య — 8
కనీస సంఖ్య — 4

6. సర్వీసుల సక్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడు బస్సుల సంఖ్య

7. బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్సుకు, మరామత్తులకు చేయదలచిన ఏర్పాట్లు.

8. ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు.

9. మార్గంలోగల స్టాండులు హాల్టులందు బస్సుల రాకపోకల తెలియపరచు టైమ్ టేబులు ప్రదర్శించబడు ఏర్పాట్లు

10. ప్రయాణికులతోపాటు సరుకులను కూడా తీసికొనిపోవుటకు అనుమతించెదరా?

11. రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము.

(సం) అజిత్‌సింగ్,
హైదా: జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (రాష్ట్ర యాజమాన్య రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్—20.
తేది :22—9—1975.

జిల్లా పరిషత్ కార్యాలయం మహబూబ్‌నగర్

టెండరు నోటీసు

నెం. E 3/1212/75

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపయోగార్థం సుమారు రు. 40,000 లు విలువ గల వైజ్ఞానిక సామగ్రిని జిల్లా పరిషత్‌కు సప్లై చేయుటకు సెంట్రల్ స్టోర్ పర్చేజి శాఖలో రిజిస్టరైనట్టి సంస్థల నుండి 16—10—1975వ తేదీ సాయంత్రం 3—30 గంటల వరకు చేరునట్లు సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకం దారునికే కోరబడుచున్నవి. టెండరర్లు లేక వారి ప్రతినిధుల సమక్షంలో సదరు టెండర్లు అదే రోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

ధరావతు సొమ్ము క్రింద రు. 1000 చలానాను టెండరుకు జతపరచవలెను.

సప్లై చేయవలసిన పరికరముల స్వభావము, టెండరు షరతులు వగైరాలకు కావలసిన ఇతర వివరములు జిల్లా పరిషత్ కార్యాలయంలో 8—10—1975 నుండి 15—10—1975వ తేదీ వరకు ఏవని దినములలోనైనా ఆఫీసు పనిచేయు సమయములో రు. 10/లు మహబూబ్‌నగర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్రాంచిలో జిల్లా పరిషత్ ఫండ్స్‌కు చెల్లించిన పిదప పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు ఇవ్వబడదు. నిబంధనల ప్రకారం అమ్మకం పన్నును అయా హెడ్‌ఆఫ్ ఎకౌంటుకు చెల్లించి, సదరు ట్రజరీ చలానను దాఖలు పరచవలెను.

(సం) బి. నరసింగరావు,
సెక్రటరీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్

ఆంధ్రప్రదేశ్ — హైదరాబాదు
తేది: 24—9—75.

నోటిఫికేషన్

ఉపకరణములతో అప్షిషియెంటాక్స్(స్పిట్ మేటిరేటెంట్) 35 యం. యం. కెమెరా సప్లై చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరుపై స్టేట్ ఫ్యామిలీ ప్లానింగ్ ఆఫీసరు, సుల్తాన్ బజార్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారి చిరునామా వ్రాసి, దానిని సీలుకవరులో ఉంచి డా. సి. వి. రమణి, యం. డి. డి. జి. ఒ. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్ (ఎస్ పి & యం. పి. హెచ్.) మరియు స్టేట్ ఫ్యామిలీ ప్లానింగ్ ఆఫీసరు, డైరక్టరేట్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్, సుల్తాన్‌బజార్, హైదరాబాదు—500001 వారి చిరునామాకు పంపవలెను.

సీలువేసిన టెండరు ఈ కార్యాలయము నకు 10—11—75 వ తేదీ సాయంత్రం 5 గంటలకు గానీ లేక అంతకుముందుగా గానీ చేరవలెను. స్టేట్ ఫ్యామిలీ ప్లానింగ్ ఆఫీసరు వారిచే సదరు టెండర్లు 11—11—75 వ తేదీ సాయంత్రం 3 గంటలకు తెరువబడును.

(సం) సి. వి. రమణి,
స్టేట్ ఫ్యామిలీ ప్లానింగ్ ఆఫీసరు.

DIPR No. 1191/Advt/75

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

"50"

Form STU స్కీం నెం. 147/75

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యమును దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, చాలినంతగాను పొదుపుగాను, సక్రమ పద్ధతిలోనూ రోడ్డు రవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది ప్రాంతము/ మార్గములకు సంబంధించిన షెడ్యూలు—Iలో తెలుపబడిన ప్రకారము రోడ్డు ట్రాన్సుపోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయముతో నున్నది

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి 1939 మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల ఎరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది

షెడ్యూలు- I

1. ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గము :— అమలాపురం—ముక్తేశ్వరం

షెడ్యూలు- II

1. మార్గం (బయలుదేరు స్థలం, గమ్యస్థానం, మార్గములోని ముఖ్య స్టేషనులు మరియు మార్గం దూరం) — అమలాపురం—ముక్తేశ్వరం (వయా) శిరిపల్లి, (13 కి మీ)

2. ప్రాంతము (మార్గముల పేరు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానము మరియు మార్గ మధ్యములో నున్న స్టేషనులు మరియు మార్గం దూరం)

3. టవును సర్వీసా లేక మఫిషిల్‌సర్వీసా లేదా రెండూ చేరా. — మఫిషిల్ సర్వీసు—స్టేజి క్యారేజి

4. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి మార్గంనందు గరిష్ఠ లేకకనిష్ఠంగ నిర్వహించదలచిన బండ్ల సంఖ్య — ప్రతిపాదింపబడిన మార్గముమీద స్టేజి క్యారేజి పర్మిట్లుపొందియున్న యితరవ్యక్తులందరిని పూర్తిగా మినహాయించియు, మరియు ప్రతిపాదింపబడిన యీ మార్గముమీదపూర్తిగాలేకపాక్షికముగాదాటిపోవుట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించియూ యీ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుపు ప్రతిపాదింపబడియున్నది

(ఎ) గరిష్ఠ సంఖ్య
(బి) కనిష్ఠ సంఖ్య
(సి) టైపు
(డి) కెపాసిటీ

4
2
సెలూన్
44 నుండి 60 సీటింగ్ కెపాసిటీ

ప్రతిపాదింపబడిన మార్గముమీద స్టేజి క్యారేజి పర్మిట్లుపొంది యితరవ్యక్తులందరిని పూర్తిగా మినహాయించియు మరియు ప్రతిపాదింపబడిన మార్గముమీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియు వారిని పూర్తిగా మినహాయించియు యీ క్రింద తెలుపబడిన సంఖ్యలో రవుండు ట్రిప్పులు నడుపుటకు ప్రతిపాదింపబడినది.

గరిష్ఠ సంఖ్య — 54
కనిష్ఠ సంఖ్య — 27

5. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణాసంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన కనిష్ఠ మరియు గరిష్ఠ ట్రిప్పుల సంఖ్య

6. సర్వీసుల సక్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడ్డ బస్సుల సంఖ్య — షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తం బస్సుల సంఖ్యలో 12½ శాతం రిజర్వులో ఉంచబడును.

7. బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్సుకు, మరామత్తులకు చేయదలచిన ఏర్పాట్లు. — ప్రస్తుతంఉన్నమరియు ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిల్పుటకు, మెయింటెనెన్స్‌కు రిపేర్లకు వసతులు ఉండగలవు.

8. ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు. — ముఖ్యకూడలి ప్రాంతములలో బస్ స్టేషనులు మరియు రోడ్డు పక్కల షెల్టర్లు నిర్మించదలచియున్నవి. అదనముగా వేసవి కాలములో ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.

9. మార్గంలోగల స్టాండులు హాల్టులందు బస్సుల రాకపోకల తెలియపరచు టైమ్ టేబులు ప్రదర్శించబడు ఏర్పాట్లు. — బస్సుస్టేషనులు నిర్మించబడే ముఖ్యకూడలి ప్రాంతములలో బస్సుల రాకపోకలు తెలిపే బోర్డులు ఉంచబడును.

10. ప్రయాణికులతోపాటు సరుకులను కూడా తీసికొనిపోవుటకు అనుమతించెదరా? — ప్రయాణికుల స్వంత లగేజీ కాకుండా వార్తా పత్రికల పార్శెళ్లు, మనుష్యుల వెంట రానటువంటి సామాను, పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించబడును.

11. రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము.

(సం) అజిత్‌సింగ్,
హైదా: జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (రాష్ట్ర యాజమాన్య రవాణా సంస్థ)

స్టేషన్: ముషీరాబాద్
హైదరాబాద్—20
తేది: 22—9—1975

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. ఆశ్వయుజశుద్ధ పంచమి 1975 అక్టోబరు 9 గురువారం శుద్ధ పంచమి సా. 7—11, అనూరాధ సా 9—37, వర్జ్యం సా. 3—07ం 4—41కు.

1975 అక్టోబరు 10 శుక్రవారం శుద్ధ షష్ఠి సా. 6—26, జ్యేష్ఠ సా. 9—14, వర్జ్యం సా. 5—22 ం 7—00కు.

ఆంధ్రపత్రిక

బరిశేయవి యొనరించిన
వరగర యుప్రియంబు తనసంబునకగు దా
నొరులకు పని సేయకునికి
పరాయణము పరమధర్మ పథములు కెల్లన్.
(మహా భారతము)

శ్రీ రాక్షస సం. ఆశ్వయుజ శుద్ధ పంచమి గురువారం.

శ్రీ ఫోర్డ్ కోరిక

అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు శ్రీ ఫోర్డ్ భారతదేశం రావటానికి ఇష్టపడుతున్నట్లు తెలుస్తోంది. భారతదేశాన్ని అయన "తటస్థ దేశాలకెల్లా అధిక జనాభాకల" అతి ముఖ్యమయిన దేశంగా వర్ణించారుట. అమెరికా అధ్యక్షుడి కోరికని వెల్లడించి భారత విదేశాంగమంత్రి శ్రీ చవాన్ ఒక సమావేశంలో "ఒక దేశంతో మా స్నేహం మరొకదేశంతో స్నేహానికి అడ్డురాదు" అన్నారు. ఇదే సమావేశంలో అమెరికా విదేశ వ్యవహారాల కార్యదర్శి శ్రీ కిస్సింజర్ ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు క్షణికోద్రేకాల ప్రభావానికి అత్యధికంగా లోనుకాకుండా ఉండటానికి తగిన ఏర్పాట్లు చెయ్యటానికి తాము ప్రయత్నిస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం అమెరికా ప్రపంచంలోని దేశాలన్నిటి లో మా సంపన్నమయినదంటే అతిశయోక్తి కాదు. పరిశ్రమలో, వ్యవసాయంలో, సామాజికాభివృద్ధి లో ఇక్కడ సాధింపబడినంత ప్రగతి ఇంకెక్కడా సాధింపబడలేదని ఎన్నో వివరాలు సూచిస్తాయి. అమెరికా ఆహారం సహాయం ఎన్నో దేశాలకి ఎన్నో విధాలుగా లభిస్తూనే ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత బలపడిన ప్రచ్ఛన్నయుద్ధం ధోరణులు అమెరికా సంయుక్తరాష్ట్రాలు కొన్ని స్థానిక ఒడంబడికలు చేసుకొనటానికి కారణాలు అయ్యాయి. నేటిలో బలమయిన ప్రజాస్వామ్య సంప్రదాయాలు కల పాశ్చాత్యదేశాలే కాక ఇటువంటి సంప్రదాయాల పట్ల అంత నమ్మకం లేనివారుగా కనిపించే పాలకులుకల ఆసియా దేశాలు కూడా పాలుగొన్నాయి. తమ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థని భద్రంగా కాపాడుకొనటానికి తోడ్పడిన అమెరికా ప్రతినిధులు కొందరు ఒక రకం ఆసియా రాజకీయవాదులతో పొత్తు కుదుర్చుకొనటానికి సందేహించలేదు. అమెరికా మద్దత్తు పొందగలిగిన ఇటువంటి రాజకీయవాదులు ఎందరో క్రమంగా తమ దేశాలలోని పరిణామాల ప్రవాహంలో కొట్టుకుపోయారు. అమెరికా, రష్యాలమధ్య పోటీలో తటస్థ దేశాలుగా పర్గింపబడే వాటి పాలకులు అమెరికాలో ఉన్నత పదవులలో ఉన్న వారి ఆమోదాన్ని పొందలేకపోయారు. నేటి పరిస్థితులలో తటస్థదేశాలు అన్న వర్ణన కొన్ని సందేహాలని కలిగించినా ఆశ్చర్యం లేదు. రష్యా, చైనాల పాలకులు కూడా అమెరికా సంయుక్త రాష్ట్రాలతో సంధి వంటి దానిని దేనియైనా కుదుర్చుకొనటానికి పని చేస్తున్నారు.

అత్యవసరపరిస్థితిలో రైల్వే సాధించిన ఫలితాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: భారత్‌లో అత్యవసరపరిస్థితి విధింపబడి మూడునెలలైంది. ఈ మూడు మాసాలలో రైళ్లు నిర్ణీతవేళలకు రాకపోకలు సాగించడం 95 శాతం చేరుకున్నది. అత్యవసర పరిస్థితికి ముందురోజుల్లో రైళ్లువేళకు రాకపోకలు సాగించడం 65 శాతం మాత్రమే వుండేది.

ఇంతేగాక అత్యవసరపరిస్థితి ఫలితంగా రైల్వే ఆపీసులన్నిటిలో పోజరు పరిస్థితి బాగా పోరుగైందని, టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసేవారి సంఖ్య తగ్గిందని, డబ్బు గుంజుకునే ట్రావెల్ ఏజెంట్లకు స్వస్తి చెప్పడం జరిగిందని రైల్వేశాఖ సహాయమంత్రి శ్రీ మహమ్మద్ షఫీ కురేషి 'ఇండియన్ రైల్వేస్' మేగజైన్ 'అత్యవసర పరిస్థితిలో మూడు నెలలు' అనే ప్రత్యేక సంచికను వెలువరిస్తున్న సందర్భంలో ఆ పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ తెల్పారు.

సంఘ విద్రోహ కార్యకలాపాలను అణచివేయడానికి, రైల్వే కార్యకలాపాలను మెరుగు పరచడానికి రైల్వేల నిర్వహిస్తున్న ఉద్యమంలో ఒక భాగంగా శ్రీ కురేషి స్వయంగా అనేక దాడులు, తనిఖీలు జరపించారు.

జూలై, ఆగస్టుల మధ్య రైల్వేలలో 11 653 ప్రత్యేక టిక్కెట్లు తనిఖీలు జరుపబడ్డాయని, ఈ దాడుల ఫలితంగా టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేస్తున్న 4,13,000 మంది ప్రయాణికులవద్దనుండి రు. 54.27 లక్షలకు రాబట్టుకున్నాయని, కోర్టు జరిమానాక్రింద రు. 5.85 లక్షలను రాబట్టుకున్నాయని శ్రీ కురేషి తెల్పారు.

రైల్వే ఆస్తుల దొంగతనం, దోపిడీద్వారా రైల్వే ఆదాయానికి నష్టం కలుగకుండా చూడటానికి కృషి జరుగుతున్నది. ఈ ఉద్యమంలో ఒక భాగంగా రైల్వేఆస్తిని దొంగిలించిన నేరస్తులు, దొంగసొత్తును స్వీకరించినవారు మొత్తం 163 మందిని అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు. ఆగస్టులో 86 మందిపై భారత రక్షణ నిబంధనల క్రింద చర్య తీసుకోవడం జరిగింది. జూలై, ఆగస్టులలో దాదాపు రు. 25 లక్షల ఖరీదైన దొంగిలింపబడిన రైల్వే ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

గోదావరి ఖనిలో గాంధీ జయంతి

కరీంనగర్, అక్టోబరు 8 : ఏ. ఎన్. టి. యు. సి. ఆధ్వర్యాన గోదావరి ఖనిలో గాంధి జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.

తాండూరు బొగ్గుగనుల కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. రఘురాములు, కార్యదర్శి శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు గాంధి మహాత్ముని విగ్రహానికి పూలమాల వేశారు.

సభకు శ్రీ ఎస్. నాగయ్యరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. రామకృష్ణారావు, సిహెచ్. వెంకటేశ్వరరావు, గంధంరాజనరసు ఎ. రఘురాములు మొదలైనవారు ప్రసంగించారు.

మహబూబ్ నగర్ జిల్లా సమస్యలు, అభివృద్ధి: శ్రీ కె.కె. రెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మహబూబ్‌నగర్ జిల్లాలో సుప్రసిద్ధమయిన దేవస్థానాలు చాలా ఉన్నాయి. ఉమామహేశ్వరం, మన్నెంకొండ, కోడంగల్ మొదలయినవి. ఇక నవనారసింహ, గద్వాల, కొల్లాపూర్ వంటి రాజాస్థానాల పేరులు కూడా ఎందరికో తెలిసినవే. "ఈ అస్థానాలలో సాహిత్యపోషణ ఎంతో జరిగింది కాని ఆధునిక కాలానికి అనుగుణమయిన చైతన్యం ప్రజలలో కలుగటానికి ఇవి అంతగా తోడ్పడలేదనే అనాలి", అని మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కొత్త కృష్ణారెడ్డి ("కె. కె. రెడ్డి") ఈ విలేఖరితో అన్నారు. "భూస్వాముల వర్గాలతో నేను మొదటినుంచీ సంఘర్షణ పడుతూనే ఉన్నాను." అన్నారు ఆయన నవ్వుతూ.

శ్రీ రెడ్డి రాజకీయాలలో నుమిగిటున్నప్పటికీ దేవస్థానాల అభివృద్ధిని అశ్రద్ధచెయ్యలేదు. ఉమామహేశ్వరం, మన్నెంకొండలకి రోడ్లు వేయించారు. కీ. శే. సురవరం ప్రతాపరెడ్డిగారు వీరికి మేనమామ అవుతారు. మేనమామలాగే వీరూ కొంతకాలం కర్నూలులో, కొంతకాలం హైదరాబాదులో చదువుకున్నారు. మొదటినుంచీ శ్రీ కె. కె. రెడ్డికి రాజకీయాలంటే ఇష్టం.

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి.

అయిదేళ్లు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. ఆతరువాత అధ్యక్షులయ్యారు. 1964లో ఈ పదవిని చేపట్టారు. అప్పటినుంచి ఆపదవిలోనే ఉండి తమ జిల్లా ప్రజలకి సేవచేస్తున్నారు.

"జిల్లాపరిషత్ ద్వారా ప్రజలలో కొత్త ఉత్సాహం, చైతన్యంకలిగించటానికి అవకాశాలు ఎక్కువ. కేవలం అధికారులు మాత్రంతంతనని చెయ్యలేరు." అని శ్రీ కె. కె. రెడ్డి అంటారు. అంటే ఆయన కలెక్టరు ప్రాముఖ్యతని తక్కువ అంచనా వెయ్యటం లేదు. వివిధ సంపూర్ణతని సమస్యయ పరచగలిగిన శక్తి ఈ పదవిలోవున్న అధికారికి ఉంటుందని వీరినమ్మకం. అంతేకాక ఇతర అధికారులు కలెక్టరు మాటకి తగిన గౌరవం ఇస్తారని గూడా వీరి అభిప్రాయం.

"మహబూబ్‌నగర్ జిల్లా అంతటా సారవంతమయిన భూమి లేదు. అలంపూరం చుట్టు పక్కలభూమి మంచిది. ఇక్కడ వీటిసరఫరా బాగానే ఉంటుంది. తక్కిన ప్రాంతాలకి నీరు అంత బాగా అందదు. జూరాల ప్రాజెక్టుకూడా కావలసిన నీటిని ఇవ్వలేదు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి అయి ఇక్కడ కరెంటు సరఫరా మెరుగు పడితే బావులద్వారా వ్యవసాయం అభివృద్ధిచేసుకొనటానికి వీలుంటుంది. "అని శ్రీ రెడ్డి అన్నారు.

"మాజిల్లాలో ఒక విచిత్రమయిన సమస్య నిర్మడింది?" అన్నారు శ్రీ కొత్త కృష్ణారెడ్డి జిల్లాలో రోడ్ల పరిస్థితిని గురించి అడుగగా. "ఇక్కడ 80 శాతం గ్రామాల మధ్య రోడ్లు లేవు. వాహనాలు బాగా వెళ్లగలవు. కాని, రోడ్లు వేయటం ఎలు కొన్ని చెరువులలోకి నీరు పారటానికి ఆనవోధాలు కలిగి అని అంతత్వరగా నిండటంలేదు! మా జిల్లాలో 4500 చెరువులు ఉన్నాయి, వీటికి కాలువలు వేయించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డిగా కాలంనుంచి నేను పీలుకరిగినప్పుడెల్లా విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాను....."

1964 లో జిల్లాలో 45 ఉన్నత పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు 172 ఉన్నాయి. 12 జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయి. "మొదట్లో ఉపాధ్యాయుల, అధ్యాపకుల కొరతలు ఉండేవి కాని ఇప్పుడు ఆ ఇబ్బంది అంతగా లేదు...." అన్నారు శ్రీ రెడ్డి.

"బలహీనవర్గాలకి సేవలెలాగుంది?" అన్న ప్రశ్నకి ఆయన చిరునవ్వుతో "మా ప్రయత్నం అంతా వారికోసమేకదా" భూములు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టాము. గొర్రెలు, నాగళ్లు, కమ్యూనిటీ బావులు ఏర్పాటు చేస్తున్నాము." అని సమాధానం ఇచ్చారు. "ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టరులు దొరకటం ఒక సమస్య అని అంగీకరించాలి.. కాని 50 శాతం లేకా ఇబ్బందిలేదు...."అన్నారు ఆయన మరొక ప్రశ్నకి సమాధానంగా.

శ్రీ కె. కె. రెడ్డి అరవయి ఏళ్లకింద రాక్షస నామసంవత్సరంలో, ఉగాదినాడు పుట్టారు. "అందుకే మా ఇంట్లో ఉగాది నాడుకలు కొంచెం అధికంగానే జరుగుతాయి....." అని ఒప్పుకున్నారు.

శ్రీ కొత్త కృష్ణారెడ్డికి నలుగురు కుమారులు. శ్రీ రెడ్డి సతీమణి శ్రీమతి లక్ష్మీ దేవి శాసనసభ్యులుగా ఉన్నారు. "మా పూరుపేరూరు. మహబూబ్‌నగర్‌కి ఇరవయి అయిదుమైళ్ళ దూరంలో వుంది., జనాభా 2000 మాత్రమే. తాలూకా అత్మకూరు. మా జిల్లాలో 16 పంచాయతీ సమితులు, 745 గ్రామ పంచాయతీలు, 1450 గ్రామాలు ఉన్నాయి. 25 శాతం పంచాయతీ ఆఫీసులు తగిన భవనాలలోనే ఉన్నాయి" అని ఒక ప్రశ్నకి సమాధానంగా.

ఈ పదవిలోవున్న అధికారికి ఉంటుందని వీరినమ్మకం. అంతేకాక ఇతర అధికారులు కలెక్టరు మాటకి తగిన గౌరవం ఇస్తారని గూడా వీరి అభిప్రాయం.

"మహబూబ్‌నగర్ జిల్లా అంతటా సారవంతమయిన భూమి లేదు. అలంపూరం చుట్టు పక్కలభూమి మంచిది. ఇక్కడ వీటిసరఫరా బాగానే ఉంటుంది. తక్కిన ప్రాంతాలకి నీరు అంత బాగా అందదు. జూరాల ప్రాజెక్టుకూడా కావలసిన నీటిని ఇవ్వలేదు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి అయి ఇక్కడ కరెంటు సరఫరా మెరుగు పడితే బావులద్వారా వ్యవసాయం అభివృద్ధిచేసుకొనటానికి వీలుంటుంది. "అని శ్రీ రెడ్డి అన్నారు.

"మాజిల్లాలో ఒక విచిత్రమయిన సమస్య నిర్మడింది?" అన్నారు శ్రీ కొత్త కృష్ణారెడ్డి జిల్లాలో రోడ్ల పరిస్థితిని గురించి అడుగగా. "ఇక్కడ 80 శాతం గ్రామాల మధ్య రోడ్లు లేవు. వాహనాలు బాగా వెళ్లగలవు. కాని, రోడ్లు వేయటం ఎలు కొన్ని చెరువులలోకి నీరు పారటానికి ఆనవోధాలు కలిగి అని అంతత్వరగా నిండటంలేదు! మా జిల్లాలో 4500 చెరువులు ఉన్నాయి, వీటికి కాలువలు వేయించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డిగా కాలంనుంచి నేను పీలుకరిగినప్పుడెల్లా విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాను....."

1964 లో జిల్లాలో 45 ఉన్నత పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు 172 ఉన్నాయి. 12 జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయి. "మొదట్లో ఉపాధ్యాయుల, అధ్యాపకుల కొరతలు ఉండేవి కాని ఇప్పుడు ఆ ఇబ్బంది అంతగా లేదు...." అన్నారు శ్రీ రెడ్డి.

"బలహీనవర్గాలకి సేవలెలాగుంది?" అన్న ప్రశ్నకి ఆయన చిరునవ్వుతో "మా ప్రయత్నం అంతా వారికోసమేకదా" భూములు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టాము. గొర్రెలు, నాగళ్లు, కమ్యూనిటీ బావులు ఏర్పాటు చేస్తున్నాము." అని సమాధానం ఇచ్చారు. "ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టరులు దొరకటం ఒక సమస్య అని అంగీకరించాలి.. కాని 50 శాతం లేకా ఇబ్బందిలేదు...."అన్నారు ఆయన మరొక ప్రశ్నకి సమాధానంగా.

శ్రీ కె. కె. రెడ్డి అరవయి ఏళ్లకింద రాక్షస నామసంవత్సరంలో, ఉగాదినాడు పుట్టారు. "అందుకే మా ఇంట్లో ఉగాది నాడుకలు కొంచెం అధికంగానే జరుగుతాయి....." అని ఒప్పుకున్నారు.

శ్రీ కొత్త కృష్ణారెడ్డికి నలుగురు కుమారులు. శ్రీ రెడ్డి సతీమణి శ్రీమతి లక్ష్మీ దేవి శాసనసభ్యులుగా ఉన్నారు. "మా పూరుపేరూరు. మహబూబ్‌నగర్‌కి ఇరవయి అయిదుమైళ్ళ దూరంలో వుంది., జనాభా 2000 మాత్రమే. తాలూకా అత్మకూరు. మా జిల్లాలో 16 పంచాయతీ సమితులు, 745 గ్రామ పంచాయతీలు, 1450 గ్రామాలు ఉన్నాయి. 25 శాతం పంచాయతీ ఆఫీసులు తగిన భవనాలలోనే ఉన్నాయి"

చిత్రవిచిత్రం

'అద్వితీయత్రయం పాల్గొనే అందాల పోటీ'

అందాల్పోటీలు మహిళా సౌందర్యాల నందర్శనంగా ఇన్టర్‌నేషనల్ ఫ్రెండ్‌షిప్ సొసైటీ విజయవాడలోని గర్ల్స్‌స్టాల్‌వారి నిర్వాహకంలో అందాల పోటీ జరుపడానికి నిశ్చయించి, అక్టోబరు 19 వ తేదీ ఉదయం 9—12 గం.ల మధ్య విజయవాడ వెంకటేశ్వర (వి.వి.) థియేటర్‌లో అర్హులు, కళాభిజ్ఞత వాణిజ్యపరమే, ఆ పోటీలో పెక్కొన్ని మందికి కిరీటధారణ జరిపే ఏర్పాటు చేసారు. ప్రముఖ దర్శకుడు విశ్వనాథ్‌గారు ఈ పోటీ న్యాయ నిర్ణేతలర్గా ముఖ్యులుగా వ్యవహరిస్తారు. గాబరోకేల పి. సుశీల ఈ చిత్ర పత్రికై న సభకు హాజరవుతారు.

ఈ సందర్భంలోనే నిర్వాణ జ్యూటిప్ లవ్ సింధ్రాబాద్‌వారు భారతదేశంలోని వధువుల ప్రదర్శనను, ఈనాటి నాగరికస్త్రీల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి పసూయాయ్యే డబ్బు సంబంధిని ఇన్టర్‌నేషనల్ విజయవాడవారి జనోపకార్థప్రయోజక కార్యక్రమాలకు ఉపయోగిస్తారుట.

ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరిపి, సంఘాల పునరుద్ధరణకు పాటుపడే ఇన్టర్‌నేషనల్ క్లబ్ వారిని, వారికి తమ సహకారాన్ని అందిస్తున్న గర్ల్స్‌స్టాల్ వారిని అభినందించడం అటుంచి, వుచిత దోపిడీ పన్నుతో ఉచితరీతిన వాటి పుష్టరణకు పాటుపడడం కనీస ధర్మం.

--శ్రీనివాస్.

భారతంలో ఒక అమ్మాయి

మదన్, రాము సహాధ్యాయులు. ఉమర్ భయ్యాం విధానమే సుఖం అంటాడు మదన్. ప్రతి విషయానికి "అమ్మ ఏమంటుందో" అంటాడు రాము. క్లాసుమేటు సరోజను రాము ప్రేమిస్తాడు. మదన్ వారిద్దరికి గుర్లో పెళ్లి చేస్తాడు. కొడుకును మార్కెట్‌లోపెట్టి లక్షలకు లక్షల కట్నాలు సంపాదించాలని కలల కంటున్న రాము తల్లికి ఈ పెళ్లి నచ్చదు. మాయోపాయంతో సరోజ, మదన్ వేళ్యాగృహంలో కలుసుకునేటట్లు చేసి వారిద్దర్నీ పోలీసులకు పట్టిస్తుంది రాము తల్లి. మదన్ ఎంత చెప్పినా వినిపించుకోక రాము సరోజను తిరస్కరిస్తాడు. తన చెల్లెల్లాంటి సరోజ కాపురాన్ని నిలబెట్టడానికి, రాము తల్లి ధన కాంక్షను తొలగించడానికి కంకణం కట్టుకుంటాడు మదన్. విజయ వేలాంగణ్ణి పిక్చర్స్ వారి "భారతంలో ఒక అమ్మాయి" చిత్రంలో టూకీగా కథ యిది.

దర్శకుడు దాసరి నారాయణరావు ప్రణీత ఈ చిత్ర కథలో నవ్యత్వం లేకపోయినా కాలక్షేపాంశాలకు కొదువలేదు. నారాయణరావు తన సంభాషణల ద్వారా, నిర్మించిన సన్నివేశాలు, సంఘటనల ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని సమకూర్చారు.

మదన్‌గా ఏర్పమాన నటుడు మురళీ మోహన్ చక్కటి హావభావాలను ప్రదర్శించి "రొమాంటిక్ హీరోగా తనకు మంచి భవిష్యత్తు ఉన్నదని నిరూపించుకొన్నాడు. తల్లిదాలు తనయుడుగా రాముడు చంద్రమోహన్ పరిణతి చెందిన నటనను ప్రదర్శించాడు. సరోజగా రోజారమణి సమర్థవంతంగా నటించింది. రాము తల్లిగా రాజసులోచన, తండ్రిగా ప్రభాకరరెడ్డి, మదన్ తల్లిగా సావిత్రి, తండ్రిగా కాంతారావు రాణించారు. కోటీశ్వరుడు రాజుగా రాజబాబు చిత్ర ద్వితీయార్థంలో కావలసినంత హాస్యాన్ని సమకూర్చాడు.

"దీకటయితే భలే సరదా" అంటూ బాలసుబ్రహ్మణ్యం జానకి పాడిన పాట, ఆ పాటకు జయమాలిని చేసిన శృంగార భరితమైన నృత్యం యువకులను విశేషంగా ఆకర్షిస్తాయి. సంగీతాన్ని రాజేశ్వరరావు సమకూర్చారు. తల్లిదండ్రుల, పిల్లల సంబంధాల గురించి, కట్నాలు కానుకల గురించి చిత్రంలో సమగ్రంగా చర్చించబడింది.

ప్రేక్షకులకు ముఖ్యంగా యువతకు నుంచి సరదా కల్గించే ఈ చిత్రం 'భారతంలో ఒక అమ్మాయి'ని తుమ్మాముడ్రెడ్డి, ముత్యాల నాగేశ్వరరావు నిర్మించారు. పూర్ణచారు విడుదల చేశారు.

--వెంకటాప్

ఆయుర్వేద కళామందిరంలో శ్రీ రామానుజస్వామి వర్ధంతి ఉత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 8 : ఆయుర్వేద వైద్యులు ఒక సంఘంగా ఏర్పడి వన మూలికా పరిశోధనకు కలసికట్టుగా పని చేసినట్టయితే అటవీశాఖ, వైద్యశాఖల వారి సహకారంతో నోషధి ప్రస్తానాన్ని ఏర్పాటు చెయ్యడం కష్టం కాదని మంత్రి శ్రీ కె. వి. కేశవులు రాత్రి లింగంపల్లి ఆయుర్వేద కళామందిరంలో శ్రీ వేదాల రామానుజస్వామి వర్ధంతి సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

ఆయుర్వేదం మన దేశీయ వైద్యమని, రోగ నివారణకు, చికిత్సకు కూడా ఈ వైద్య పద్ధతి బాగా తోడ్పడుతుందని, గ్రామాలలో లభించే వనమూలికలతో కూడా రోగం నివారించవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ రామానుజస్వామి పాండిత్యం, రోగ నిదానం, చికిత్స అపూర్వమైనవని తాము స్వానుభవంతో తెలుసుకున్నామని— వారి పేరిట సంస్మరణ ఉపన్యాసాలు ఏర్పాటు చెయ్యవచ్చునని, ఏ సత్కార్యానికయినా ముఖ్య మంత్రి శ్రీ జలగం వెంగళరావు తప్పక సహాయం చెయ్యగలరని ఆయన సూచించారు.

ఆయుర్వేద వైద్య ఉద్ధరణకు, శ్రీశైల క్షేత్ర ఉద్ధరణకు శ్రీ రామానుజస్వామి చేసిన సేవను ప్రస్తుతిస్తూ శ్రీయుతులు పి. వి. ఆర్. శర్మ, అవ్వా సత్యనారాయణరావు, పి. ఎం. గోపాలరావు, డా. వి. టి. వి. రంగాచార్యులు ప్రసంగించారు.

"దసరా" మరియు "దీపావళి"కి 10% తగ్గింపు ధరలు

పట్టు చీరలకు మరియు చేనేతలకు
సుల్తాన్స్ సిల్క్ హౌస్
సౌంతి టాకీస్ ఎదుట, నారాయణగూడ, హైదరాబాద్, ఫోన్: 56979

ఆంధ్రప్రదేశ్ నందలి కాలేజీల పుస్తక విక్రేతలకందరికి
ముఖ్య ప్రకటన
బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాదు వారి సీనియర్ ఇంటర్మీడియట్ ఇంగ్లీషు ప్రోజ్ అండ్ పొయిట్రీ (1975—76) సెలక్షన్స్ "కంబైన్డ్ వాల్యూం" రాసీలు మా వద్ద లభింపగలవు. ఈ పుస్తకముయొక్క ధర రూపాయలు మూడు మాత్రమే. కాబట్టి పుస్తకవిక్రేతలు మరియు కాలేజీల అధికారులు తమ అర్థర్లను వెంటనే ఈ క్రింది అడ్రసునకు పంపగోరడమైనది
6—1—69 Saifabad Hyderabad
WRITERS' ANVIL Printers & Publishers

రేపే విడుదల!
(ఈబుధవకేంద్రములలో ఉదయం ఆటలో ప్రదర్శనం)
విజయవాడ .... శ్రీదుర్గాకళామందిరం
గుంటూరు .... నాజ్ థియేటర్
నెల్లూరు .... శేష్ మహల్
తెనాలి .... రామకృష్ణ టాకీస్
ఒంగోలు .... వెంకటేశ్వరపిక్చర్ప్యాలెస్
గుడివాడ .... శరత్ టాకీస్
మచిలీపట్టణం .... బృందావన్ టాకీస్
ఏలూరు .... వెంకట్రామ టాకీస్
భీమవరం .... శ్రీ సత్యనారాయణ టాకీస్
తాడేపల్లిగూడెం .... విజయ టాకీస్
అమలాపురం .... లీలా మహల్
రాజమండ్రి .... అశోక్ మహల్
కాకినాడ .... థియేటర్ కల్పన
విశాఖపట్టణం .... శ్రీసరస్వతీపిక్చర్ప్యాలెస్
విజయనగరం .... కల్పన థియేటర్
శ్రీకాకుళం .... రామకృష్ణ థియేటర్
తిరుపతి .... జ్యోతి టాకీస్
కర్నూలు .... చాంద్ టాకీస్
కడప .... సాయిబాబ మూవీలాండ్
అనంతపురం .... శ్రీకంఠం టాకీస్
చిత్తూరు .... ప్రమీలా టాకీస్
హైదరాబాద్ .... మీర
హైదరాబాద్ .... బాలాజి
హైదరాబాద్ .... అప్సర
సికిందరాబాద్ .... మనోరమ
వరంగల్ .... నరోజ్
12-10-75 నుండి సాగర్ - హైదరాబాదు



బాలకాండ
యాలిలల పద్మనాభస్వామి

59 వ సర్గ

బ్రాహ్మణా వా మహాత్మానో
భుక్త్వా చండాల భోజనమ్ 14
కథం స్వర్గం గమిష్యంతి
విశ్వామిత్రేణ పాలితాః
ఏ తద్వచన నైష్ఠుర్య
మాచక్షుర్వరక్తలోచనాః 15
వాసిష్ఠముని శార్దూల!
సర్వతే సమహాదయాః

మహాత్ములైన బ్రాహ్మణులు చండాల భోజనం అదిన్నీ (క్షత్రియుడు) విశ్వామిత్రుడు) యజమానిగా పెట్టిస్తున్నదీ తిని స్వర్గానికి ఎలాగు వెళ్లగలరు?... ఇదీ నిప్పులు కొడుకుల మాటతీరు. మహాదియుడు వాళ్లమాటకి రాళం వెస్తూ కూర్చున్నాడు.

(వసిష్ఠుడు వసిష్ఠ పుత్రులను అనుసరించి వారి ఆశ్రమములో నివసిస్తూ తపస్సు చేస్తూన్న ఒక ఋషి. కపుక వారి మాట తానూ అన్నాడు. ఏమాటి పెట్టి అసలుకే పలుకుతుంది.)

లేషాం తద్వచనం శ్రుత్వా
సర్వేషాం ముని సుంగవః 16
క్రోధ సంరక్త నయన
స్సర్వేషా మిద మబ్రవీత్
శివ్యలంబోట వసిష్ఠ పుత్రుల మాటలు విన్నాడు. నిశ్శబ్దిత్రుని కళ్లు కోపాగ్ని జ్వాలతో నిప్పురవ్వలు చిమ్మాయి. జేగురు పూసినట్టయాయి. ఆ కోపాగ్ని మాటలతో ఇలాగ చెల్లడించాడు.

మే జూపయం త్యజుప్పం మాం
తప ఉగ్రం సమాస్థితమ్ 17
భస్మీభూతా దురాత్మానో
భవిష్యంతి నసంశయః

అలాగన్నారా నన్ను. ... ఏ దొడమహాత్మిని నన్ను ఉగ్ర తపస్సులో ఉన్న నన్ను జూషిస్తారు దుష్టాత్ములు. వాళ్లంతా నివాశవాలం వచ్చింది. యీ వెంటనే బూడిదయిపోతారు. సందేహం లేదు.

అద్యతే కాలపాశేన
నీతా వైవస్వతక్షయమ్ 18
కాలపాశం ముంజుట్టు పట్టుకుని యముడి యింటికి ఈడ్చుకుని పోలాంది కనుకనే అలాటి మాటలు కూశారు.

[సశేషం]

దినఫలం

9-10-1975 గురువారం

ఈ సం. 1897 ఆశ్వయుజ మాసం 17

మేషం:— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. అనవసరమైన వ్యయం చేస్తారు.

వృషభం:— నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. వివాహ కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం:— అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది.

కర్కాటకం:— విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం:— స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

కన్య:— రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

తుల:— రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు.

వృశ్చికం:— నూతన వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

ధనుస్సు:— ఆధిక వ్యయం జరుగుతుంది. చికాకులకు గురి కాగలరు. దైవకార్యాలు నెవేరతాయి.

మకరం:— వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. శుభకార్యాల విషయంలో ఆనందాలత లభిస్తుంది.

కుంభం:— మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెవేరతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

మీనం:— వ్యాపారంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

-మహేష్]

మాడూరిసమస్య

నీర్నెమిలి కొరత
(10 రు. బహుమతి పొందిన లేఖ)

జనాభా మూడు వేలు. రవాణాసౌకర్యం లేదు. మా గ్రామానికి.

పాలడుగు దైవాటీనం ధర్మావతి, ముదిరాజు, నీర్నెమిలి గ్రామం, రామన్నపేట, తాలూకా, (నల్గొండ)

రాతన బడిసమస్య

మావూరి ప్రాథమిక బడి చుట్టూ నీరు నిలుస్తూ ఉంటుంది. దీనికి కారణం చుట్టూ వరి మడుగులు ఉండటమే.

డి. రామచంద్ర చవుదరి, రాతన, పత్తికొండ తాలూకా, (కర్నూలు)

పెదపెంకి కొరతలు

మావూరికి పంచాయతీ కార్యాలయం, రేడియో, గ్రంథాలయం లేవు. మావూరిలోనే సమితి అధ్యక్షులు ఉంటారు.

జి. శివరావుపూనాయుడు, పెదపెంకి పోస్టు, బొబ్బిలితాలూకా, (శ్రీకాకుళం)

పులిమామిడి ఆసుపత్రి

మావూరి పశువుల ఆసుపత్రి పని చెయ్యటం లేదు.

గుజ్జ చంద్రారెడ్డి, పులిమామిడి, మంకాల్ పోస్టు, ఇ

ఉబ్బస వ్యాధి పీడితులకు గమనిక
చిత్రకూట ఆస్మా మూలిక
ఆస్తమా, దగ్గు, వూపిరాడకపోవడం వంటి రోగములు 20.10.75 లేదా నేనిండు పౌర్ణమి వాడు పాలలో మూలికను సేవిస్తే యుపశమించు. ఇంగ్లీషులో వ్రాయండి.
Dama Haran Ashram
P O Chitrakoot, U.P.210204

పంచాయతి సమితి
కార్యాలయము, నిర్మల్
న 5/401/75. తేది: 1—10—75.
టెండరు నోటీసు

ఈ దిగువ నియుజడిన హెడ్ స్ప్రెయర్లు మరియు పండ్ల మొక్కలు కొనుగోలు చేయుటకు సీలుచేయబడిన టెండర్లు ఉత్పత్తిదారు మరియు పండ్ల మొక్కల పెంపకపు దారుల వద్దనుండి, అనుమతించిన డీలర్ల నుండి పిలవబడుచున్నవి.

టెండరు తేది: 17—10—75 సాయంత్రం 3—00 గంటలవరకు స్వీకరింపబడును మరియు అదే రోజు సాయంత్రము 4—30 కు తెరువబడును. యోగ్యత గల టెండరుదారు కావలసిన స్టాక్స్ మరియు పండ్ల మొక్కలు ఉత్పత్తి పొందిన ఒక వారములో సరఫరా చేయవలెను. యస్. పి. ఆర్. టెలివరి నిర్మల్‌కు చేయవలెను. ఇ. యం. డి. రూపాయల 150 బ్యాంక్ డ్రాఫ్ట్ స్టేట్ బ్యాంకు హైదరాబాద్ బ్రాంచి నిర్మల్‌ద్వారా నిర్మల్ బి డి. వో. గారి పేరిటన నేని టెండరుతో జతపరచవలెను. దీని యొక్క డబ్బును సరఫరాచేసిన 15 దినములలో పొందవలయును ఏ కారణము లేకుండా దిగువ పంతరాము చేసిన అధికారికి టెండరు త్రోసివుచ్చుట మరియు ఒప్పుకొనుటకు అధికారము గలదు.

1 మారుతీ హెడ్ స్ప్రేయర్లు: హెడ్ కంప్రెషన్ బ్రాస్ట్యాంక్ మొత్తము విడిభాగములు. మరియు 14 లీటర్ల కెపాసిటీగల ట్యాంకు.
2 పండ్ల మొక్కలు రెండు సంవత్సరములు గలవి
1 మామిడి మొక్కలు ప్రఖ్యాతిగల వివిధ రకములు.
2 జామ మొక్కలు గింజలు లేనివి.
3 నిమ్మ మొక్కలు కాగజ.
4 కొబ్బరి మొక్కలు పొట్టి రకములు.
5 సపోటా. క్వన్టర్ లాంగ్.
6 క్రోటన్సు.
7 గులాబి
8 మల్లె మొక్క.

(సం) మండలి వికాసాధికారి,
పంచాయతి సమితి, నిర్మల్,
ఆదిలాబాదుజిల్లా.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (ఐసిఎఆర్) ఎర్నాకులం
కొచ్చిన్ – 682011
ప్రకటన నెం. 2/75
కావలెను

(1) ఒక డ్రైవర్ (లాంచి) సి. ఐ. ఎస్. టి., పబ్—స్టేషన్ బుర్జా, (ఒరిస్సా) అర్హతలు: ముఖ్యమైనవి (i) రాష్ట్ర అధికారులు గాని లేక గుర్తింపబడిన మరి యేదైన యితర యేజెన్సీలు గాని జారీచేసిన బోట్ డ్రైవర్ సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సి, (ii) ఫిషింగ్ నావలయందు రెండు యేండ్ల అనుభవము, (iii) ఇంజనులు వోవర్ హాలింగ్ మరియు వైపర్ రిపేర్లు చేయుగలగడం అదనపు అర్హతగా భావింపబడును. కోరదగినది: మర్కెంటైల్ మెరైన్ డిపార్టుమెంటు వారిచే జారీ చేయబడిన (II వ తరగతి) కాంపిటెన్సీ సర్టిఫికేటు జీతము: రు. 260—6—326—ఇబి—8—350 మరియు అభ్యర్థి నౌకపై ఉన్న దినములకు దినమూ ఒకటికి రు 5/— వంతున వెస్టింగ్ అలవెన్సు, మరియు యితర మామూలు అలవెన్సులు.

వయస్సు: 1—1—1975 నాటికి 30 యేండ్లు మరియు అంతకులోపు.

(2) ఒక నెట్ మేకర్: సి. ఐ. ఎస్. టి. పబ్ స్టేషన్ కాకినాడ, (ఏ. పి.) షెడ్యూల్డు కులముల వారికి కేటాయింపు కావున, వారే దరఖాస్తు చేయవలెను. అర్హతలు: ముఖ్యమైనవి: ప్రైమరీ స్కూలు స్థాయిందుకు ఉత్తీర్ణత, (ii) ఫిషింగ్ గేర్, ఫ్రెబిషేనులందు అనుభవము. జీతము: రు 196—3—220—ఇబి—3—232 మరియు అలవెన్సులు. వయస్సు: తేది—1—1—1975 నాటికి 25 యేండ్లు మరియు ఆ లోపు.

పై పదవి పరిమితులు ప్రభుత్వ ఉద్యోగులు, షెడ్యూల్డు కులములు / తెగల అభ్యర్థుల మరియు ఐ. సి. ఏ. ఆర్. మరియు అందుకు సంబంధించిన సంస్థలందు పని చేయు చున్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారము యివ్వదగిన నయితే పరిమితి సడలింపులు యివ్వబడును. ఈ ఉద్యోగములకు పెన్షన్ వసతి గలదు. కాని ప్రభుత్వోద్యోగములు గావు. తగిన అభ్యర్థుల విషయములో పొచ్చు జీతములో ప్రారంభింపగ అవకాశములు గలవు.

దరఖాస్తులు ఇంగ్లీషులో వ్రాసి, అందు పూర్తి పేరు, అడ్రసు, పుట్టిన తేది, విద్య మరియు యితర అర్హతలు, అనుభవము, ఎస్ సి /ఎస్ టి.లకు చెందినవారా, దరఖాస్తు చేయు ఉద్యోగము పేరు వగైరా వివరములతో డైరెక్టర్ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ, (ఐ. సి. ఏ. ఆర్.) పి బి నెం 1039., చిత్తూరు రోడ్, ఎర్నాకులం కొచ్చిన్—682011 వారికి నేటి నుండి 11—11—1975 నకు మించకుండా చేరగలటు [illegible]

davp 864(4)/75



సమాజం అంగీకరిస్తే సినిమాల్లో ముద్దులు, నగ్నదృశ్యాలకు అనుమతి: కేంద్ర సెన్సార్‌బోర్డు అధ్యక్షుని ప్రకటన

బెంగుళూరు, అక్టోబరు 7: చలనచిత్రాలలో ముద్దు పెట్టుకోవడానికి, నగ్నంగా కనిపించడానికి సామాజికపరంగా ఎలాంటి అభ్యంతరమూ లేనట్లయితే వెండితెరపైన అలాంటి దృశ్యాలను చూపించడానికి అనుమతించడం జరుగుతుందని కేంద్ర సెన్సార్ బోర్డు అధ్యక్షుడు శ్రీ వీరేంద్ర డి. వ్యాస్ నడిక్కడ తెలియజేశారు.

శ్రీ వ్యాస్ విలేకరులతో మాట్లాడుతూ, సెన్సార్‌బోర్డు నైతిక ప్రమాణాలను నిర్దేశించలేదని, సమాజిక సాంఘిక పద్ధతులను అనుసరించి బోర్డు వ్యవహరిస్తోందని అన్నారు.

ముద్దులు, నగ్న దృశ్యాలపై బోర్డు సంఘం సమర్పించిన నివేదిక వాస్తవరూపాన్ని ధరించే రోజు ఇంకెంతో దూరంలో లేదని ఆయన వెల్లడించారు.

బోర్డు సంఘం నివేదికను ప్రభుత్వం ఉన్నత స్థాయిలో పరిశీలిస్తోందని, కొన్ని సవరణలతో దానిని త్వరలోనే అమలు పరిచే నమని ఆయన చెప్పారు.

సినిమా పత్రికలకు నిర్దేశించిన ప్రవర్తన నియమావళిని ఒక ఢిల్లీ పత్రిక, ఒక బొంబాయి పత్రిక ఉల్లంఘించిన సంగతి కేంద్ర ప్రభుత్వం దృష్టికి వచ్చినదని శ్రీ వ్యాస్ చెప్పారు.

సినిమా పత్రికలు వ్యక్తి దూషణకు, పరంతులు ప్రచారానికి దిగినట్లయితే వాటిపై కఠినమయిన చర్యను తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

సినిమా పత్రికలు అభ్యంతరకరమయిన వ్యాసాలను, వార్తలను ప్రచురించడంలో నటీనటులకు కూడా కొంతవరకు బాధ్యత ఉన్నదని ఆయన అభిప్రాయపడుతున్నారు.

పలన చిత్రాలలో సెన్సార్‌షిప్ ఉల్లంఘనలను తనికీ చేయడానికి ఒక ప్రత్యేక ఇన్స్పెక్టరేట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఒక రాష్ట్రంలో సెన్సారయిన చిత్రాలలోని కొన్ని భాగాలు ఇతర రాష్ట్రాలలో చూపించబడుతున్నాయని తనికీ విభాగం సామగ్రితో నేరస్థులను పట్టివేసే సెన్సార్‌షిప్ ఉల్లంఘనలను నిరోధించ దలిచామని ఆయన అన్నారు.

సెన్సార్‌బోర్డు అధికారులలో అవినీతి ఉన్నదని ఆయన అంగీకరిస్తూ, ఇటీవలనే బొంబాయిలో ఒక అధికారిని శిక్షించడం జరిగిందన్నారు.

79 పురపాలక సంఘాలలో ఎన్నికలు: ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, అక్టోబరు 8: వచ్చేఅక్టోబరు ఒకటవ తేదీ నాటికి క్రొత్త పురపాలక సంఘాలు అధికారంలోకి వచ్చేట్లుగా రాష్ట్రంలో 79 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు అవసరమయిన ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తున్నది.

పురపాలక సంఘాలు ఎన్నికలు జరిగే ఆదిలాబాద్, మంచిర్యాల, కాగజనగర్, నిర్మల్, బెల్లంపల్లి, నల్లొండ, సూర్యాపేట, భువనగిరి, నిజామాబాద్, బోధన్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల, మెదక్, సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, వరంగల్, జనగామ్.

నెల్లూరు, గూడూరు, కావలి, చిత్తూరు, సుదనవల్లి, తిరుపతి, శ్రీ కాళహస్తి, అనంతపురం, గుంటకల్లు, తాడిపత్రి, హిందూపురం, రాయదుర్గం, కదిరి, ధర్మవరం, కర్నూలు, ఆదోని, నంద్యాల, ఎమ్మిగనూరు, శ్రీకాకుళం, పాలూరు, పార్వతీపురం, విశాఖపట్నం, భీమునిపట్నం, విజయనగరం, అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, సీతాపురం, పెద్దాపురం, తుని, మండపేట, పామర్రుకోట, రామచంద్రపురం, అమలాపురం.

ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, నరసాపురం, పాలకొల్లు, భీమవరం, కొవ్వూరు, మచిలీపట్నం, గుడివాడ, గుంటూరు, తెనాలి, పొన్నూరు, బాపట్ల, రేపల్లె, చీరాల, లూరి పేట, నరసారావు పేట, ఒంగోలు, పీరాల, మార్కాపురం.

గోదావరి ఒప్పందం వైశిష్ట్యం
ఎస్. బి. చవాన్ వివరణ

నాందేడ్, అక్టోబరు 8: కేంద్రం అనుమతి లేక అసంపూర్తిగా నిలిచి పోయిన నీటి పారుదల పథకాలను మహారాష్ట్ర యిప్పుడు పూర్తి చేసుకోవచ్చునీ, గోదావరిజలాలపంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్— మహారాష్ట్ర మధ్య జరిగిన చర్చలు జయప్రదంగా వచ్చాయి ఈ విషయంలో ఎలాంటియిబ్బందులూ ఎదురు కాబోవని మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎస్ బి. చవాన్ అన్నారు.

ఉమారి నట్టణంలో వరద బాధితుల నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ చవాన్ మహారాష్ట్ర యిప్పుడు గోదావరి జలాలలో చట్టరీత్యా తనకు గల హక్కును వినియోగించుకోవచ్చునీ, ఆంధ్రప్రదేశ్‌లో పోచంపాడు ప్రాజెక్టు నిర్మించటానికి మహారాష్ట్రకు యిక ఎంత మాత్రం అభ్యంతరం లేదనీ వివరించారు.

కర్నాటక పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ హెచ్. ఎం. చన్న బసప్ప బల్లర్గా జిల్లా కాంగ్రెస్ వారు ఏర్పాటు చేసిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ జల సంపద వినియోగానికి సంబంధించి కేంద్రప్రభుత్వం ఒకజాతీయ విధానాన్ని చేపట్టాలని అర్థించారు. అంతర్ రాష్ట్రీయ నదీ జలాల వివాదాల పరిష్కారానికి అనుసరించ దగు మార్గాలు నిర్ణయించాలని కూడ ఆయన కోరారు.

77 నాటికి తాడిపత్రి సిమెంట్ ఫాక్టరీలో ఉత్పత్తి

తాడిపత్రి, అక్టోబరు 8: 1977—78 నాటికి తాడిపత్రి సిమెంటు ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించటానికి తగిన సన్నాహాలు చేస్తున్నామనీ దాదాపు పదివేలమందికి జీవనాధారం కల్పించగల ఈ భారీ పరిశ్రమవల్ల పరిసర ప్రాంతాలు అభివృద్ధికి ఎంతో దోహదం జరుగగలదని తాడిపత్రి సిమెంట్, లిమిటెడ్ ఛైర్మన్ శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య స్థానిక రోటరీ క్లబ్ వారూ, పుర ప్రముఖులూ కలసి ఏర్పాటు చేసిన ఒక సభలో వివరించారు. రాయలసీమలో వ్యాపారరంగంలో స్థాపిస్తున్న ఈ భారీ పరిశ్రమకు ప్రజల పూర్తి సహకారం యివ్వాలని ఆయన అర్థించారు.

తణుకులో నేత్ర చికిత్సా శిబిరం

హైదరాబాద్, అక్టోబరు 8: హైదరాబాద్‌లోని సరోజినీ దేవి కంటి ఆస్పత్రికి చెందిన సంచార నేత్ర చికిత్సా విభాగం పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో 19 నుంచి నేత్ర చికిత్సా శిబిరాన్ని నిర్వహిస్తుందని నేత్రచికిత్సా విభాగం డైరెక్టర్ డా. సి. ఆనారెడ్డి తెలుపుతున్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ఈ శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తారు.

గుత్తి చెరువు క్రింద పంట కాల్వలకు శంకుస్థాపన

(స్వ కీయ విలేఖరి)

కర్నూలు, అక్టోబరు 8: పాత కొత్త చెరువు, ఎర్ర తిమ్మారాయుడుచెరువు, గుత్తి చెరువులను ఎగువకాలువనీటితో నింపి 17 వేల ఎకరాలకు అదనంగా నీటిపారుదల సౌకర్యం కల్పించడం జరుగుతుందని, పాత కొత్త చెరువువద్ద గుత్తివంట కాల్వలకు శంకుస్థాపనలనూ, రాయలసీమ ప్రణాళికాభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ కె. బి. వరసవ్ తెలియజేశారు.

నగర వార్తలు

బాలల నాటకోత్సవాలు

ఆంధ్ర ప్రదేశ్ బాలల నాటకోత్సవాలు నేటినుంచి 12వ తేదీవరకు రవీంద్రభారతిలో జరుగుతున్నాయి. విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఈ ఉదయం 10 గం.కు ప్రారంభోత్సవం జరుపుతారు. సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ కె. వి. గోపాలస్వామి ఈ శిబిరపు అధ్యక్షత వహిస్తారు. సిద్ధశ్రీ అక్కినేని నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. తరువాతి రెండురోజుల కార్యక్రమాలకు మంత్రి శ్రీ బాట్లం శ్రీరామమూర్తి, మంత్రి శ్రీ సిహెచ్. దేవానంద రావు వరుసగా ముఖ్యఅతిథులుగా రానున్నారు. ఆర్థికమంత్రి శ్రీ పీడతల రంగారెడ్డి 12వ తేదీ మధ్యాహ్నపు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వస్తారు. పోటీలలో పాల్గొని నెగ్గినవారికి శ్రీమతి మాదిరెడ్డి సులోచన బహుమతి ప్రదానం చేస్తారు.

రోజూ బాలల నాటికా పోటీలు జరుగుతాయి. రాయలసీమ, తెలంగాణా, కోస్తా ఆంధ్రప్రాంతాలనుంచి బాలల నాటకబృందాలు పాల్గొనబోతున్నాయి.

'త్యాగము' గ్రంథావిష్కరణ

డా. అత్తలి రాజగోపాలరావు రచించిన ప్రమద్వర, శశిష్ఠ, ఋణ తిక్కన నిర్దేశము అను మూడు నాటికల సంపుట "త్యాగము" అనే గ్రంథాన్ని 6 వ తేదీ సాయంత్రం వై. ఎం. సి. ఏ. హాలులో నవ్య నాటక సమితి ఆధ్వర్యాన ఏర్పాటైన సభలో రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఆవిష్కరించారు. కళాప్రపూర్ణ శ్రీ బోయి భీమన్న గ్రంథాన్ని పరిచయం చేశారు. రచయిత తగురీతిని సమాధాన మిచ్చారు.

ప్రారంభంలో సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ చేమరాజు నరసింహారావు మంత్రికి, అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి ఎ. కృష్ణారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆటో నగర్‌ల ఏర్పాటు

సరుకులరవాణా కంపెనీలను, వాటిఅనుబంధ పరిశ్రమలను ఒకకేంద్ర స్థానంలో, వీలయినంతవరకు విజయవాడ — హైదరాబాదు రోడ్డుమీద హయత్‌నగర్ సమీపంలో ఏర్పాటు చేయాలని నగర ఆటో—టెక్నీషియన్ల సంఘం ప్రభుత్వాన్ని అర్థించింది.

నగర శివార్లలో 3 జాతీయ రహదార్ల మీద 3 ఆటోనగర్ల ఏర్పాటు నీటి కేంద్రీకరణకు అంతరాయం కలిగించడమేగాక, కార్మికులకు ఆర్థిక చిక్కులతోపాటు నిరుద్యోగాన్ని కూడా తెచ్చిపెట్టగలదని, న్యూ స్పైనూర్ కేంద్రలో ఏర్పాటైన ఒక సత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. హకీం తెలియజేశారు. (ఏ. ఎస్. ఎస్.)

జామువా 81 వ జయంతి

బాబూ జగజీవన్‌రాం కళాకాల సాంస్కృతిక సంస్థ మహాకవి శ్రీ జాషువా 81 వ జన్మదినోత్సవం జరిపింది. సభకు ప్రిన్సిపాల్ శ్రీ డి. పి. మిశ్రా అధ్యక్షత వహించారు. తెలుగు ఉపన్యాసకులు శ్రీ టి. వి. రామసర్వయ్య, శ్రీ జాషువా కవి జీవిత విశేషాలనూ, ఆయన రచనల ప్రాశస్త్యాన్నీ పరిచయం చేశారు. ముఖ్య అతిథిగా డా. ముకుందా రామారెడ్డి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ శ్రీ మిశ్రా కృతజ్ఞతలతో సభ ముగిసింది.

రాజగోపాలన్‌కు అభినందన

శ్రీ యం. వి. రాజగోపాల్ వరంగల్లులోని పాంకేతిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా నియమింపబడిన సందర్భమున విద్యాశాఖామంత్రి నేంబర్‌లో 6 సాయంత్రం ఒక అభినందన సమావేశం జరుపబడింది. శ్రీ యం. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ శ్రీ రాజగోపాల్ రేంలో ప్రఖ్యాతి పొందినవిద్యావేత్త అని, ఆంధ్రప్రదేశ్‌లో వినూత్న విద్యా పథకాలను ప్రవేశపెట్టి విద్యా పద్ధతినిక్రమ శిక్షణచేయాలని చెప్పారు. కొత్తగా విద్యాశాఖ కార్యదర్శిగా నియమింపబడిన శ్రీ సి. యస్. శాస్త్రి వి. ఎ. ఎస్‌ను పరిచయంచేస్తూ, శ్రీ శాస్త్రి కష్టపడి పనిచేసే వ్యక్తిగా, పేరు సాంపాదించి చెప్పారు.

శ్రీ యం. వి. రాజగోపాల్ సమాధాన మిస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తన కొత్త పదవిలో తాయశక్తులా కృషి చేస్తానని వాగ్దానం చేశారు. శ్రీ సి. యస్. శాస్త్రి కూడా ప్రసంగించారు.

శ్రీమతి జయప్రద హర్షం

గోదావరినదీ జలాల వివాదంపై మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల మధ్య జరుగుతున్న చర్చలు రాష్ట్రాలప్రజలకు అత్యధికప్రయోజనంచేకూర్చే విధంగా పరిష్కారం కుదిరి సందుకు కోస్తా ఆంధ్రప్రాంతం అభివృద్ధి మండలి అధ్యక్షురాలు శ్రీమతి భవనం జయప్రద హర్షం వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రాజేంద్రప్రసాద్, ఇద్దరు ముఖ్యమంత్రులు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో నదీజలాల వివాదంపై ఒప్పందానికి రావడం నారి రాజనీతిజ్ఞతను చాటి చెబుతున్నదనీ ప్రశంసించారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:

గొజల కిష్టయ్య	దీపక్, కల్పన	
సిగ్గుపడెపెళ్ళి	ప్రభాత్, రీగల్, పారడైజ్.	
తీర్పు	సుదర్శన్ 35 ఎం. ఎం.	
	మీరా, రాజేశ్వర్.	
జిల్లెళ్ళమూడి అమ్మ	అంజలి	
కంచుకోట	డీంలాండ్	
మాయామశ్చీంద్ర	అప్సర	
దేవుడే దిగివస్తే	బసంత్, చిత్రాణి	
నైకుంటపాళి	వెంకటేశ, అజంతా	
ముత్యాల ముగ్గు	సుదర్శన్ 70 ఎం. ఎం.,	
	అలంకార్	
జేబుదొంగ	వంగం	
చికటి వెలుగులు	బాలాజీ	
జీవనజ్యోతి	అమర్	
అన్నదమ్ముల అనుబంధం	సాగర్	

హిందీ:

పొంగా పండిత్	దిల్‌షాద్, లత, సుధ,	సంగీత్
ఘోరీ	రామకృష్ణ 70 ఎం. ఎం.	శాంతి,
	శాన్,అల్కా,కమల్,శోభన,నటరాజ	
అమానుష్		విజ్ఞాంతి
దీవార్	జగత్, రవాత్‌మహల్	
చోరీ చోరీ	స్కైలైన్	
లీడర్	ఆశోక్, క్రిష్ణ, మినర్వా	
ధర్మాత్మ	శేష్‌మహల్, సత్య	
పాప్సా		శాంత్
జీత్	రామకృష్ణ 35 ఎం. ఎం.	
సుసైరా సంపారె		సత్‌రంగ్
పడోస్		మనోహర్
కున్వారా బాప్		పాలెస్
		జమ్మర్
రజనీగంధ	లైట్ హౌస్	
పత్థర్ అపూర్ సాయిల్	శారద	
ఇంగ్లీషు		
కంపానరోన్	రాయల్	
ది క్రేజీ బాయిస్ ఆఫ్ ది గర్ల్స్	శ్రీనివాస	
మిసిసిపి మెర్ మైడ్	టివోలి	
ఎ మాన్ కాల్డ్ హార్స్	లిబర్టీ	
హెల్ బిలో	ప్లాజా	

ఉదయంసినిమాలు

తెలుగు:

మంచికుటుంబం	శ్రీనివాస
సి. ఐ. డి. రాజు	వెంకటేశ
శాంత	సంగం
పరమానందయ్య శిష్యుల కథ	రవాత్
తోటలోపిల్ల—కోటలోరాణి	అంజలి
అగ్గిపిడుగు	సాగర్
ట్టుకుంటే ల్	సుదర్శన్ 70 ఎం. ఎం.
అపూర్వచింతామణి	సుదర్శన్ 35ఎం.ఎం.
జగజేత వీరుని కథ	ప్రభాత్
నేనూ నా దేశం	మీరా
చలాకీరాణి కిలాడిరాజా	రీగల్

హిందీ:

హరేరామ హరే కృష్ణ	బసంత్
ఖోజ	విజ్ఞాంతి
ఖోటేసిక్కా	బాలాజీ
అమరాద్	ప్రభాత్
కుందన్	సత్‌రంగ్
బర్‌కా బజోగ్	స్కైలైన్
దోస్తా	జమ్మర్
ఇంగ్లీషు	
టూల్డాన్ ది ఆఫీసర్	సంగీత్

మూడేళ్లలో పేదలందరికీ ఇళ్లస్థలాలు

కర్నూలు, అక్టోబరు 8: రాష్ట్ర ప్రభుత్వము వచ్చే మూడేండ్లలో ఇళ్లులేని పేదలందరికీ ఇళ్లస్థలాలు యివ్వదలచింది.

కర్నూలు, నందికొట్కూరు తాలూకాలలో 4 గ్రామాలలో 321 మందికి ఇళ్లస్థలాల పట్టాలను పంచిపెట్టిన సందర్భంగా ఆర్థికమంత్రి శ్రీ పీడతల రంగారెడ్డి పై విషయాన్ని తెలియజేశారు.

46 గ్రామాలకు చెంది పేదలకు 1373 ఎకరాలకు పట్టాలను కూడా ఆయన పంచిపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 3 లక్షల కుటుంబాలకు, వచ్చే మూడేండ్లలో తక్కిన 13 లక్షల కుటుంబాలకు ఇళ్లస్థలాలను యిస్తుందన్నారు. ఇంతవరకు మొత్తం 2 లక్షల కుటుంబాలకు ఇళ్లస్థలాల పట్టాలిచ్చడం జరిగిందన్నారు. మంచినీరు, రోడ్లు మొదలైన యితర సౌకర్యాలు కల్పించేందుకు రు. 20 కోట్లు అవసరమని, ప్రభుత్వం ఈ ఏడాది రు. 10 కోట్లు ఖర్చు చేస్తుందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఆర్థికమంత్రికి ఆదాయంపన్ను ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 8: ఆంధ్రప్రదేశ్ ఇన్‌కంటాక్సు ఉద్యోగుల సంఘ ప్రతినిధులు శ్రీ పి. వెంకటేశ్వరరావు, శ్రీ బి. నరసింహారావు, శ్రీ ఎం. శ్రీరామమూర్తి, శ్రీ ప్రమోద్ లవధాని భారత ప్రభుత్వ ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ ప్రణబ్ కుమార్ ముఖర్జీని శిక్ష్యూ ప్రభుత్వ అతిథి గృహంలో కలుసుకొని తమ కష్టనిష్టురాలను గూర్చి ఒక విజ్ఞప్తిని సమర్పించారు. ఇన్‌కంటాక్స్ కమిషనరు శ్రీ కె. రామారావు గూడా హాజరైనారు.

పరిపాలనను మెరుగు చెయ్యడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తాము పూర్తిగా బలపరుస్తున్నామని రాయబారవర్గం వారు విన్నవించారు. ఇసిర్‌బాగ్‌లో ఇన్‌కంటాక్సు ఆఫీసు భవనాలు, లంగ్‌కోటిలో సిబ్బందికి ఇళ్లు కట్టించమని కోరారు. అప్పర్ డివిజను గుమాస్తాకు ప్రమోషను వచ్చేవరికి పదిహేనేళ్లు పడుతాయనీ, ఆ స్థితరగతి వారికి ఆఫీసరు ప్రమోషను పదేళ్లు పడుతోందనీ, ఉన్నవారికి తగు ప్రమోషన్లు వచ్చే దాకా కొత్త వారిని తీసుకోరాదన్నారు. ఈ రాష్ట్రంలో డెప్యూటీ డైరెక్టర్ అప్ ఇన్‌స్పెక్షన్ పదవి మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. శోధనలు, జప్తుల సంఖ్య పెరిగినా సిబ్బంది సంఖ్య పెరగనందు వల్ల ఇబ్బందిగా ఉన్నదని రాయబారవర్గం వారు విన్నవించారు.

జాతీయ సహాయనిధికి విజయవాడ సిక్కులవిరాళం

న్యూఢిల్లీ, అక్టోబరు 8: ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖామంత్రి శ్రీ అఫిజ్‌పాషా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుని విజయవాడ సిక్కుమతస్థుల తరఫున జాతీయ సహాయనిధికి రు. 10151 లకు చెక్కు సమర్పించారు.

శ్రీమతి గాంధి తమ హర్షం వెల్లడిస్తూ విజయవాడలో వుంటున్న సిక్కులకు తమ శుభాకాంక్షలను తెలుపవలసిందిగా కోరారు.

ప్రధాని యోగక్షేమాలకై ప్రత్యేక పూజలు

తిరుమల, అక్టోబరు 8: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ఆరోగ్యం, క్షేమం కాంక్షిస్తూ శ్రీవెంకటేశ్వర స్వామిఆలయంలో నిన్న దేవస్థానం వారు ప్రత్యేక పూజలు ప్రారంభించారు. బ్రహ్మోత్సవం 9 రోజుల పాటు జరిగే సందర్భంలో ఈ పూజలుకూడా జరుగుతూ వుంటాయి.

దేవాదాయమంత్రి శ్రీ పాగి సూర్యనారాయణరాజు తమ స్వంత ఖర్చును ఇందు నిమిత్తం భరిస్తున్నారని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ పి. ఎస్. రాజగోపాల రాజు విలేకరులకు తెలిపారు. (స్వ. వి.)

2-బ్యాండ్ బుష్ పాప్యులర్
మా పోటీదారులకు ఏ మాత్రం నచ్చనిది



రూ. 177/-
నిర్ణయింపబడిన రేటు ఎప్పుడూ నగదు, స్థానిక పన్నులు అదనం.

ముఖ్యంగా ఎందుకంటే, మీకు నచ్చుతుంది గనుక.
కారణం:
బుష్ పాప్యులర్ ప్రపంచాన్ని మీ ముందు ఉంచుతుంది. అది కూడా బోలెడంత డబ్బు ఖర్చు లేకుండా సుశీల మధుర స్వరాన్ని మీరు విగ్గరగా స్పష్టంగా తారస్థాయిలో వినవచ్చు. చిట్టిబాబు పీవైన మంత్రముగ్ధుల్ని చేసే వేళ్ళతో వాయించే తాళగతుల్ని మీరు చవిచూడవచ్చు. లేదా వర్ల్డ్ కప్ కామెంటరీని విపరీతమయిన ఆసక్తితో వినవచ్చు. లేదా వాయిస్ ఆఫ్ అమెరికా, బిబిసి, రేడియో సిలోన్, రేడియో కువాయిట్ లేక మీకు కావలసిన ఏ ఇతర స్టేషన్లనైనా ట్యూన్ చేయవచ్చును.
అందుకే బుష్ పాప్యులర్ దేశంలోని అన్ని 2-బ్యాండ్ సెట్లకన్నా అత్యధికంగా అమ్ముడవుతున్న సెట్. నిజానికి చూస్తే దీనికి పోటీయే లేదుమరి.

బుష్ పాప్యులర్
భారత దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న 2-బ్యాండ్‌ల సెట్
Rediffusion/B/240 tel

అరెరే! ఈ కీటకాలు నాశనం చేసిపారేసాయి...
VOLTAS






అవును! జోలోన్, అటువంటి కీటక నాశని. అన్ని రకాల క్రిములు, కీటకాలబారిన



మీరు నమ్మకమైన వికేత నుంచి మీ వాచ్ కొంటే మీకు శ్రేయస్కరం అనిపిస్తుందికదూ!

టైమ్‌స్టార్ వికేతనుంచే



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones 36992, 35867.

వరంగల్లులో కూరగాయల మార్కెట్ నిర్మాణం: మంత్రి హామీ

వరంగల్లు, అక్టోబరు 8 : వరంగల్లులో కూరగాయల మార్కెట్ నిర్మాణం గురించి మంత్రి శ్రీ పల్లా సుబ్బారాయుడు నిన్న జరిగిన సభలో హామీ నిచ్చారు.

కూరగాయల కూర్కెటు అసోసియేషన్ (శ్రీ వాడిక కృష్ణమూర్తి మంత్రికి సన్మాన పత్రం సమర్పించటంలో సభ ప్రారంభమైంది.

శ్రీ ఎం. పిలిప్పు, న్యాయవాది మాట్లాడుతూ "వరంగల్లో నుంచి కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం చాలా కాలంగా ప్రజలు ఎదిరిస్తున్నారనీ లాల్బీ దొడ్డిని కూరగాయల మార్కెట్‌కు వినియోగించి అయ్యే ఖర్చుకు ఇమ్మడి ఆదాయం లభించగలదన్నారు.

కూరగాయల మార్కెట్స్ నిర్మాణం విషయం ఎప్పుడూ ఆశ్చర్యకే గురవుతున్నదనీ, నిధులు మురిగి పోతుంటాయనీ ఈసారి అయినటువంటి అనర్థాలకు అతీతంగా మంత్రి వ్యవహరించి ప్రజాభిప్రాయాన్ని మన్నించాలని శ్రీ గాజుల బాలార్జున్ అన్నారు.

నగరాభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ టి. శ్రీహరిగౌడ్ నగర కమ్యూనిస్ట్ సమితి కార్యదర్శి శ్రీ కాళిదాస్ నగర అధ్యక్షుడు పరిస్థితి ముఖ్యంగా కూరగాయల మార్కెట్ అస్తవ్యస్తతను గూర్చి వివరించారు. తాను సభ్యుడు శ్రీ పి. ఉమారెడ్డి మాట్లాడుతూ చక్కగా చదివి దేనినైనా సాధించుకోవచ్చునన్నారు.

మంత్రి మాట్లాడుతూ. పట్టణం అభివృద్ధి కోసం కావలసిన డబ్బు మున్సిపాలిటీకి సమకూర్చుకోవలసి ఉన్నదన్నారు. ప్రజలు పన్నులు చెల్లించకుండా మున్సిపాలిటీకి ఆదాయం సమకూరదు. సాధ్యాలు చెబుతుంటే సాధ్యం కాజాలదు" అన్నారు మంత్రి.

శ్రీమతి విమలాదేవి వందనం సమర్పించారు.

లాల్బీ దొడ్డిలో కలం వర్తకులు ఏర్పాటు చేసిన స్థానిక సభలో మంత్రి ప్రసంగిస్తూ కూరగాయల మార్కెట్టు ఇప్పటికు మూడు చోటులు, ఇప్పుడి కలెక్టరేట్ వ్యాపారస్థులకు స్థలం కేటాయించటం గూర్చి వచ్చిన విమర్శలన్నీ విన్నామన్నారు. తగు చర్యలు తీసుకుంటామని హామీనీ నిచ్చారు.

శ్రీ కందికొండ పిలిప్పు మంత్రికి స్వాగతం పలుకుతూ మాట్లాడగా, శ్రీ ఎం. పిలిప్పు సాగతోపన్యాసం చేసారు. శ్రీయుతులు ఎమ్ ఎస్ నర్సింహారావు, ఆనంద్, వెంగయ్య మొదలగు వారు కూరగాయల మార్కెట్ నిర్మాణం గురించి మాట్లాడారు. (స్వ. వి.)

ఖైదీల రక్తదానం

కరీంనగర్, అక్టోబరు 8 : స్థానిక జైలులో ఖైదీలు గాంధీ జయంతి సందర్భంగా రక్తదానం చేశారు.

కొంతమంది ఖైదీలు ఈ సందర్భంగా పీడి, సుట్టు, బీడీలు మొదలగునవి, కల్లు—సారాయి త్రాగడమనే దుర్వ్యసనాలు చేశారు.

ఖైదీలకు శ్రీ దేవప్రకాశరావు ఆధ్వర్యంలో వైద్యక సదుపాయ విద్య తరగతులను ఏర్పాటు చేస్తున్నారు.

ఖైదీలలో దైవభక్తిని పెంపొందించడానికి దేవాలయం, మసీదు కూడా ఏర్పాటు చేశారు.

సరిక్రమంగా వుండే ఖైదీలను దివ్య జ్ఞాన మందిరాలుగా, ఖైదీలలో నున్న మార్పును తెచ్చే సంస్కార స్థానాలుగా తయారు చేసిన జైలర్ శ్రీ ప్రకాశరావు గారి కృషిని అందరూ మెచ్చుకుంటున్నారు.

కర్నూలులో సి. నా. రె. కు రసమయి సన్మానం

కర్నూలు, అక్టోబరు 8 : "రసమయి" సాహిత్య సాంస్కృతిక సంస్థ, కర్నూలు శాఖ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా కర్నూలు జిల్లా సంగీత్ హాలులో సంస్థ నిర్వహించిన డా: సి. నారాయణ రెడ్డి సమీక్ష పాటల పోటీలో విజేతలకు డా: సి. నారాయణ రెడ్డి బహుమతి ప్రదానం చేశారు. సభకు శ్రీ సుబ్బారావు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా శ్రీ కె. ఇ. మాదప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

న్యాయవాదులు రసమయి కార్యదర్శి శ్రీ ఎం. కె. రాయ ప్రగడ సభలను పరిచయం చేయగా, నిర్వహిస్తున్న కార్య క్రమాలను వివరించారు.

సహకార్యదర్శులు శ్రీ పుల్లారెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ డా: రెడ్డి బహుముఖ ప్రజ్ఞ సాహితీ సేవను ప్రస్తుతించారు. ప్రజాకవి డా: సి. నారాయణ రెడ్డి అన్నారు.

సమన్వయ అధికారి శ్రీ కె. ఇ. మాదప్ప డా: సి. నారాయణ రెడ్డి క్రమశిక్షణం—బాధ్యతల సమన్వీకరణ రెండూ కలిగి ఉన్నవి వివరించారు.

డా: సి నారాయణ రెడ్డి, సినిమాపాటల పోటీలో విజేతలైన శ్రీమతులు, శ్రీయుతులకు శ్రీ మోహన్‌లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులను డా: సి. నారాయణ రెడ్డి నంది పెట్టారు, అవతరణ—మాటల సన్నివేశాలలో శ్రీ రెడ్డి నిరాడంబరంగా సన్మానించారు సన్మానాన్ని కర్నూలు జిల్లా రెండుగా రచయితల సంఘం నిర్వహించింది.

డా: సి నారాయణ రెడ్డి తన సాహిత్య సన్మానంలో —నేటి యువతరము యొక్క బాధ్యతను— కర్తవ్యాన్ని వివరించారు. దేశంలో ఎన్నో కర్తవ్యాలున్నవని, అన్నింటిని నిర్వహించినా జాతిని నిర్వీర్యం చేసే సోషిలిస్టు కర్తవ్యం నిర్వహించలేని దున్నారు. యువతరం అది గుర్తించాలన్నారు. యువత సమాజంలో పుంజుకోగలిగి వయసులో గాదన్నారు. "భిరువు లలో యువ నారంభ సే లేదు కాని— శిరసు నెరసినా చిర యువ్వనము నిరు అని స్ఫూర్తిని తాళి ధర్మారావు గారిని గురించి తన సిద్ధాంతం (గంథంలో వ్రాసిన మాటలు వివరించారు. నేడు అతివాద— మితవాద శక్తుల నిండ పోకడలను వివర్మించారు. ఒకరు ప్రజ్ఞలను కాలిచే వారుగా—వేరొకరిని కత్తులను ఈటెలను పూజించే వారుగా పేర్కొంటూ ప్రజ్ఞలను కాలు నరి పూర్వ భావాలున్న బ్రజ్ఞలను— నాగేటి కర్రలను పూజించాలని—కత్తులను కాలు, ధార్మిక శక్తులను క్రమశిక్షణ మొటలో తడిసిన సుద్దలను పూజించాలని, సుమాలు గంటలు చేసి తన సమాజ కవిత్వోపన్యాసంతో సభికులను ఆకట్టు కున్నారు.

డా: బి గౌరయ్య, శ్రీకేశవరెడ్డి, శ్రీహిరాలాల్, శ్రీ రోశయ్య, ప్రముఖులు పాల్గొన్నారు డా: సి నారాయణ రెడ్డి గారు ఈ కార్య క్రమానికి ముందు డర్బన్ లో అధ్యాపక సమావేశంలో కూడా సన్మానాలందుకున్నారు

డి. ఇ. ఓ. ద్వారా జీతాలు చెల్లింపు

గుంతకల్లు, అక్టోబరు 8: ఉక్కడ పురపాలక ఓరియంటల్ ఆరబిక్ సెండరీ పాఠశాల ఉపాధ్యాయులకు నెలవారి జీతాలు చెల్లించవలసిన ఆనంతపురం డి. ఇ. ఓ. కి ప్రభుత్వం ఉత్తరవులు జారీ చేసినట్లు శాసనమండలి సభ్యుడు శ్రీ పి. భుజంగరావు వ్రాస్తున్నారు.

పాఠశాలను నిర్వహించే వ్యక్తులు తమలో తాము తగువుపడుకుంటున్నందువల్ల మూడు నెలలుగా ఉపాధ్యాయులకు జీతాలు నిలిచి పోయినవని, అందువల్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డి. ఇ. ఓ. ద్వారా ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించవలసిన పరిస్థితి కలిగించాలని శ్రీ భుజంగరావు రాష్ట్ర విద్యాశాఖాధికారులను కోరినట్లు వారు.

ఉద్యోగం నుండి తొలగింపబడిన ఆరుగురు ఉపాధ్యాయులను వెంటనే ఉద్యోగంలో చేర్చుకోవలసిందని డి. ఇ. ఓ. ఆదేశించారు.

తిరుమల దేవాలయం వెలుపల తలనీలాల హుండి

తిరుమల, అక్టోబరు 8 : భక్తులు తమ తల నీలాలను సమర్పించుటానికు వీలుగా యిక్కడ దేవాలయం వెలుపల ఒక హుండీని టి. టి. డి. వారు ఏర్పాటు చేశారు. కల్యాణ కట్ట నడ్డ గాకుండా అంతరాచోట్ల తల నీలాలు తీయించే, యితర పూజలలోనే స్వామికి మొక్కుబడిగా తలనీలాలు తీయించుకుని ఎచ్చే భక్తులకు సహాయకారిగా వుండేందుకు గాను యీ హుండీ ఏర్పాటు చేయబడింది.

బీరూట్‌లో కాల్పులు

బీరూట్, అక్టోబరు 8 : బీరూట్‌లోనూ శివార్లలోనూ విస్ఫోటనాలు పెద్ద ఎత్తున కాల్పులు జరిగాయి. రేపటితో ముద్ద తీసుకోవడం రక్షణ చర్యలవల్ల దేశంలో మామూలు స్థితి ఏర్పడుతుందన్న ఆశలు నిరాశలైనాయి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములకు సీలింగు లాగింగ్ డివిజన్, పాల్వంచ

టెండరు నం. 3/75. తేదీ: 28—9—75

జేలము ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, కిరిందివెలువబడిన టెండరు కు చెందిన కొన్ని, సంబంధిత సరికి లాట్ గా పాల్వంచ టింబరు డిపోలో పెట్టి, ఆటవీశాఖాధికారి పాల్వంచగారిచే తి. 23—10—75 గురువారము ఉదయము గం. 11.00 కు పాల్వంచ టింబరు డిపోలో జేలము చేయబడును.

పరి వివరములు జేలములో పాల్గొనువారు పాల్వంచ ఆటవీశాఖాధికారి, లాగింగ్ డివిజను గారివద్దనుండి తెలుసుకొనగలరు.

(సం) వి. వి. కృష్ణమూర్తి,
ఆటవీశాఖాధికారి, లాగింగ్‌డివిజన్,
పాల్వంచ.

DIPR No 1193/Advt/75

అమ్మకము

గుంటూరుజిల్లా, తెనాలితాలూకాలోని 12½ఎకరముల దెల్పాభూమి అమ్మబడును. నీలింగు లేదు.

Apply Box No. 520
c/o ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

అమ్మకము

కొబ్బరి మొక్కలు

3 సంవత్సరములలో కాయు పెట్టిన కొబ్బరి మొక్కలు వున్నవి.

S.A.H. నర్సరీ, పా.దా. A.అప్పలస్వామ్యయ్య
దాసపురమ్ — 521120, తిరితాలూకా

బిన్నీ ఫ్యాబ్రిక్స్ లో "దసరా పండుగను" సంతోషముగా జరుపుకొనండి!

25% వరకు తగ్గింపు ధర

*స్యూటింగ్ *షర్టింగ్ *చీరెలు *బెడ్ షీట్స్ మెటీరియల్స్

మిల్స్ లైట్ షోరూమ్

ఆనంద్ బిన్నీ టెక్స్‌టైల్స్

చిక్కడపల్లి, హైదరాబాదు — ఫోన్: 63452.

ఆమె పళ్లకు శాశ్వతమైన ఆధారాన్నివ్వండి.



ప్రపంచ ఆరోగ్య సంస్థ జరిపిన పరిశోధనలలోనూ స్కూలుపిల్లలలో 89% పిల్లలకు చిగుళ్ళ బాధవుందని తెలుస్తోంది. డాక్టరు జె.సి. గ్రీన్ బొంబాయిలో 811 మంది స్కూల్ పిల్లల పళ్లు పరీక్షించగా, వారిలో 89% పిల్లలకు చిగుళ్ళబాధవున్నట్లు తేలినట్లు, యునైటెడ్ నేషన్స్ యొక్క ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా తెలుస్తోంది. ఇదే విధంగా, కలకత్తాలో కూడా, 1424 మంది పిల్లలను పరీక్షించగా ఈ విషయం తెలిసి దృవపడింది.

అందుచేత ఆమెకు, తన పళ్లను బ్రష్ చేసుకొనే సమయంలో చిగుళ్ళ మాలిష్‌కు ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు ఉపయోగించడం నేర్పండి

పళ్ల, చిగుళ్ళ సంరక్షణ కోసం ప్రత్యేకంగా తయారుచేసారు.

మీ అమ్మాయి పాలపళ్లు ఊడిపోవడానికి ముందే, ఆమె పళ్ల, చిగుళ్ళ సంరక్షణకోసం, ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు ఉపయోగించడం నేర్పండి. ప్రతిరాత్రి, ఉదయమూ ఫోర్‌హాన్స్‌తో పళ్లకు సంరక్షణకేటాయిస్తే, ఆమె పళ్లు ఆరోగ్యకరంమైన చిగుళ్ళ నిండుమైన పునాదులపై లేస్తాయి. గుర్తుంచి కడు, ఫోర్‌హాన్స్ టూత్ పేస్టులో గల ఒక ప్రత్యేక 'ఎస్ట్రింజెంట్' పదార్థము, చిగుళ్ళకు గుణకారియగు. ఎరుపు అమ్మాయిని, దంతవైద్యుని తీసుకెళ్లడం మరచి పోకండి.

ఫోర్‌హాన్స్ తీసుకెళ్లడం మరచి పోకండి.

ఫోర్‌హాన్స్ తటుంటంతటికి మంచిది.

ఉచితం! "పళ్ల, చిగుళ్ళ సంరక్షణ" అనే పేరుగల పుస్తకం. రకుపుంచి పోస్టు ఖర్చుకోసం, 25 పైసల స్టాంపుతో ఈ క్రింది చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హాన్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్ P 76 పోస్టు బేగ్ నెం. 11463, బొంబాయి 400 020. ఏ భాషలో కావాలో వ్రాయండి.

ఫోర్‌హాన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

నేడే విడుదల

(ఉదయం ఆటతో ప్రారంభం!)

శ్రీ రవికళా మందిర్ వారి

శ్రీమంత కిష్టయ్య

ఈస్ట్‌మన్ కలర్

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
ఆదుర్తి సుబ్బారావు

పాటలు
ఆత్రేయ

సంగీతం
కె.వి.మహదేవన్

నిర్మాతలు
ఆదుర్తి భాస్కర్
ఎమ్.ఎస్.ప్రసాద్

కూటుంబరావు
ఫొటోగ్రఫీ కె.ఎస్.రామకృష్ణ
ఎడిటింగ్ ఆదుర్తి హరినాథ్
శ్రీనివాస్

VEEKAY